ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 6304220819
జె.మోహన్ జనరల్ మేనేజర్, సెల్: 7093410700
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:278 సోమవారం 1-12-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## గుంటూరు జీజీహెచ్‌లో
# హైటెన్షన్..!

**- రోగిలా వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కార్యదర్శి..!**

**- సిబ్బంది తీరుపై తీవ్ర ఆగ్రహం**

**గుంటూరు, నవంబర్ 30 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఓ సాధారణ రోగిలా గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు (జీజీహెచ్) వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య కార్యదర్శి. జ్వరమంటూ ఓపీ చీటీ తీసుకుని క్యూలో నిల్చున్న సౌరభ్ గౌర్... గంట తర్వాత విషయం తెలిసి విస్తుపోయిన వైద్య సిబ్బంది.ఆసుపత్రి లోని వైద్యుల పనితీరు, రోగులతో ప్రవర్తనపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్ గౌర్ గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో శనివారం జరిపిన ఆకస్మిక తనిఖీ తీవ్ర కలకలం రేపింది.ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆయన ఒక సాధారణ రోగిలా ఆసుపత్రికి రావడంతో వైద్య సిబ్బంది విస్తుపోయారు.శనివారం మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో సౌరభ్ గౌర్ జీజీహెచ్ ఓపీ విభాగానికి చేరుకున్నారు. తనకు జ్వరంగా ఉందని చెప్పి ఓపీ చీటీ తీసుకున్నారు. అనంతరం వైద్యుడిని సంప్రదించి, తన ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ఆ తర్వాత ఫార్మసీ వద్ద సాధారణ రోగులతో పాటు క్యూలో నిల్చుని మందులు కూడా తీసుకున్నారు. ఈ క్రమంలో దాదాపు గంట పాటు ఆయన ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు.గంట తర్వాత రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల నుంచి జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన అధికారులు, సిబ్బంది హుటాహుటిన సౌరభ్ గౌర్ వద్దకు పరుగులు తీశారు.అప్పటికే ఆయన ఆర్థోపెడిక్ ఓపీ వద్ద ఉన్నారు. సూపరింటెండెంట్ వచ్చి నమస్కరించడంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. అనంతరం సౌరభ్ గౌర్ సూపరింటెండెంట్‌ను వెంటబెట్టుకుని ల్యాబ్, మెడికల్ ఓపీ తదితర విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓ పీజీ వైద్య విద్యార్థి రోగులతో కటువుగా మాట్లాడటాన్ని గమనించి, అతడిని పిలిచి మాట్లాడినట్లు తెలిసింది. మందుల చీటీలపై సరైన విధానం పాటించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, దీనికోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్యుల పనితీరుపై కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతి వైద్యుడికి సంబంధించి 'కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్' (పనితీరు సూచిక) వివరాలు తీసుకున్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో జనరిక్ మందుల షాపు ఏర్పాటు చేయటంపై ఆగ్రహం. ప్రభుత్వం ఇస్తున్నటువంటి మందులను ఇటువంటి షాపులు పెట్టి అమ్మకలపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు.ఈ షాపులపై సమగ్ర విచారణ జరిపించి దీనికి బాధ్యులు అయినటువంటి వారిపై చర్యలు రంగం సిద్ధం చేయాలని సూచించారు.

## 'హెచ్ఐవీ' నియంత్రణలో
# ఆంధ్రప్రదేశ్ ప్రథమం




**- 2015-16లో పరీక్షించిన వారిలో 2.34% పాజిటివిటీ**

**- 2024-25లో 0.58%కు తగ్గుదల**

**- 88.72 శాతంమేర మరణాల తగ్గుదల**

**- గర్భిణుల్లో 0.04%కు తగ్గిన సంక్రమణ**

**- ఒక్కొక్కరి చికిత్సకు ఏడాదికి రూ.35వేల నుంచి రూ.40వేల వరకు వ్యయం**

**- 42వేల మందికి పింఛన్లు..!**

**- సంపూర్ణ సురక్ష కేంద్రాల ద్వారా నిరంతరం అప్రమత్తం..!**

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం**

అమరావతి, నవంబర్ 30 (లక్ష్యం ప్రతినిధి) : హెచ్ఐవీ కేసుల నియంత్రణలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (న్యాకో) నిర్దేశించిన 80% లక్ష్యంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ (ఏపీ శాక్స్) 76.96% సాధించిందని తెలిపారు. అలాగే సాధారణ జనాభాలో పరీక్ష వచ్చిన వారిలో హెచ్ఐవీ పాజిటివిటీ రేటు 2015-16లో 2.34% ఉండగా 2024-25 నాటికి అది 0.58%కు తగ్గిందని వెల్లడించారు. కండోమ్ వంటి సురక్షిత విధానాలపై తీసుకొచ్చిన అవగాహన వంటి చర్యలవల్ల పాజిటివిటీ తగ్గుతూ వస్తుందని పేర్కొన్నారు. 2010లో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల మరణాలతో పోల్చితే 2024-25 నాటికి 88.72% తగ్గినట్లు న్యాకో ఇటీవల జారీచేసిన 2024-25 వార్షిక అంచనాల్లో పేర్కొందని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గర్భిణుల్లో హెచ్ఐవీ పాజివిటీ రేటు 2015-16లో 0.10% ఉండగా 2024-25 నాటికి 0.04%కు తగ్గిందని చెప్పారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం (డిసెంబరు-1, సోమవారం) పురస్కరించుకుని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ఈ వివరాలు విడుదల చేశారు.

**24,957 నుంచి 13,3835కు తగ్గుదల**

2015-16లో కొత్తగా 24,957 కేసులు, 2018-19లో 21,982 చొప్పున కేసులు వచ్చాయి. 2024-25లో కొత్త కేసులు 13,383 వచ్చినట్లు తెలిపారు. బాధితుల్లో అవగాహన కల్పించడం, ఉచితంగా మందులు ఇవ్వడం ద్వారా ఎయిడ్స్ సంబంధిత మరణాలను కూడా తగ్గించగలిగినట్లు చెప్పారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న హెచ్ఐవీ కేసుల్లో మహారాష్ట్ర (3,62,392) తరువాత ఏపీ (2,75,528) రెండో స్థానంలో ఉంది. అయితే కొత్త కేసులు పెరగకుండా నిరోధించడంలో రాష్ట్ర ప్రభుత్వం మంచి పురోగతిని సాధిస్తోంది. మరోవైపు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో 42,008 మంది ప్రభుత్వ పింఛన్లు పొందుతున్నారు. ఇంకొంతమంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసి, ఉన్నారు. ఇవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

**యూఎన్ ఎయిడ్స్ లక్ష్యాల సాధనలోనూ...!**

ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన లక్ష్యాల (యూఎన్ ఎయిడ్స్ 95%-95%-95%) మేరకు బాధితుల గుర్తింపులో, గుర్తించిన వారికి మందులు ఇప్పించడంలో, వారి శరీరంలో వైరస్ తగ్గించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పురోగతి సాధిస్తోంది. జాతీయ స్థాయిలో 81% లక్ష్యం నమోదు కాగా ఏపీ శాక్స్ 86% సాధించింది. అలాగే... వైరల్ లోడు తగ్గించడంలో జాతీయ స్థాయిలో 97% లక్ష్యం నమోదుకాగా రాష్ట్రంలో 95% వరకు నెరవేర్చింది. బాధితులకు మందులు ఇప్పించడంలో జాతీయ స్థాయి లక్ష్యం 88% కాగా ఏపీలో 87% వరకు నమోదైనట్లు ఏపీ శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ నీలకంఠారెడ్డి తెలిపారు.





● నేటి నుండి ముంబయిలో రెండురోజులు పర్యటించనున్న మంత్రి కందుల దుర్గేష్

● ముంబయిలోని జుహూలో ఉన్న జే డబ్ల్యూ మారియట్ హెూటల్ లో జరగనున్న 12వ సిఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ - 2025 కు హాజరుకానున్న మంత్రి కందుల దుర్గేష్

● ప్రస్తుత ఏఐ యుగంలో మీడియా %ఌ% ఎంటర్‌టైన్‌మెంట్ రంగం యొక్క భవిష్యత్తు వృద్ధికి రోడ్‌మ్యాప్‌ను రూపొందించే ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొని కీలకోపన్యాసం చేయనున్న మంత్రి దుర్గేష్

● భారతీయ మీడియా %ఌ% ఎంటర్టైన్మెంట్ రంగాన్ని %ఎ%100 బిలియన్ల భవిష్యత్తు వైపు నడిపించేందుకు ఏపీ తరపున సహకారం అందిస్తామని స్పష్టం చేయనున్న మంత్రి దుర్గేష్

● ఆంధ్రప్రదేశ్‌ను సృజనాత్మక రంగానికి "ఆంధ్రా వ్యాలీ" గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్న మంత్రి దుర్గేష్

● కంటెంట్ క్రియేషన్ కోసం ఏఐ -ఆధారిత టూల్స్, యాక్స్ టెక్నాలజీలు మరియు క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భారీగా పెట్టుబడి పెట్టడం ద్వారా, యానిమేషన్, గేమింగ్ మరియు వి ఎఫ్ యాక్స్ లకు రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా మారుస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్

● సుస్థిరమైన, పారదర్శకమైన, వ్యాపార అనుకూలమైన ఏపీ పరిపాలన వ్యవస్థను విశ్వసించి ఫిల్మ్ టూరిజం లో పెట్టబడులను ఆహ్వానించన్న మంత్రి దుర్గేష్

● తెలుగు చలనచిత్ర పరిశ్రమకు నూతన అధ్యాయాన్ని రచిస్తున్నామని పేర్కొన్న మంత్రి దుర్గేష్

● ఈ నేపథ్యంలో ఉదయం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ నుండి నేరుగా ముంబయికి బయలుదేరిన మంత్రి కందుల దుర్గేష్

**లక్ష్యం ప్రతినిధి - అమరావతి**


# దిత్వా తుఫాన్ తో జాగ్రత్త

## - ఆర్టీజీఎస్ నుండి సమీక్షించిన హెూం మంత్రి అనిత



అమరావతి, నవంబర్ 30 (లక్ష్యం ప్రతినిధి) :

దిత్వా తుపాను తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర హెూంమంత్రి అనిత సచివాలయంలో ఆర్టీజీఎస్ నుండి సమీక్షించారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హెూంమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీక్షలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.హెూంమంత్రి అనిత మాట్లాడుతూ ఈరోజు, రేపు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలన్నారు.ప్రాణ నష్టం లేకుండా చూడటం మన అందరి బాధ్యత అని హెూంమంత్రి స్పష్టం చేశారు.కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్‌కు వెంటనే స్పందించాలని ఆమె సూచించారు. ప్రమాద ప్రదేశాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా ప్రాంతాల్లో అధికారులని నియమించాలని ఆదేశించారు. రోడ్లపై పడిన చెట్టు కొమ్మలు, హెూర్డింగ్స్ వంటి అడ్డంకులను వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని



తెలిపారు. విద్యుత్ అంతరాయం చోటుచేసుకుంటే వెంటనే పునరుద్ధరణ చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఇప్పటికే అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్టు హెూంమంత్రికి నివేదించారు. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు కూడా పూర్తి చేసినట్టు అధికారులు వివరించారు.

## తుమ్మలపల్లి కళాక్షేత్రంలో
### ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాలు

**విజయవాడ, నవంబర్ 30 (లక్ష్యం ప్రతినిధి) :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 1 సోమవారం ఉదయం 9.30గంటల నుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను నగరంలోని స్థానిక తుమ్మలపల్లి కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధి కారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం, అలాగే ప్రపంచవ్యాప్తంగా ఏకత్వం, సంఘీభావాన్ని ప్రదర్శించడం కార్యక్రమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ %ఌ% మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. ఆ శాఖ ప్రధాన కార్యదర్శి సౌరబ్ గౌర్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మిషన్ డైరెక్టర్ (ఎన్‌ఎచ్‌ఎం) జి వీర పాండ్యన్, డైరెక్టర్ సెకండరీ హెల్త్ కేబీఎన్ చక్రధర బాబు, జిల్లా కలెక్టర్ డా . జి లక్ష్మీశా, వైద్య ఆరోగ్యకుటుంబ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు.

**అవగాహన ర్యాలీ.......**

ఉదయం 9 గంటలకు విజయవాడలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి (ఓల్డ్ జిజిహెచ్) నుండి "తుమ్మలపల్లి కళాక్షేత్రం" వరకు ప్రారంభమయ్య ర్యాలీని మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, శాసనసభ్యులు ఇతర అధికారులు ప్రారంభించనున్నారని తెలిపారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారులు ఆ ప్రకటనలో తెలిపారు.

## పరకామణి కేసులో
# సంచలనం..!

**-భూమన, వైవి సుబ్బారెడ్డిలపై క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ నారాయణ డిమాండ్**

అమరావతి, నవంబర్ 30 (లక్ష్యం ప్రతినిధి) : తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగిన పరకామణి చోరీ కేసులో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన డిమాండ్ చేశారు. లోకాయుక్తలో కేసును రాజీ చేసిన వైఎస్సార్‌సీపీ నేతలు భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డిలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన తీవ్రంగా కోరారు.నారాయణ గళమెత్తరు. వైఎస్సార్‌సీపీ నేతలపై విమర్శల వర్షం కురిపించారు. కేసును త్వరగా తేల్చాలని, పరకామణి కేసు విచారణను తక్షణమే పూర్తి చేసి, నిందితులను శిక్షించాలని నారాయణ డిమాండ్ చేశారు.రాజీ చేసింది ఎవరు?: "కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటారా?

## ఇప్పుడు బీసీలు
# గుర్తుకొచ్చారా...?

**- జగన్ పై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్**

**- ఆ 5 ఏళ్లూ బీసీలపై అక్రమ కేసులు, వేధింపులు**

**- కేసుల్లో ఇరుకున్నప్పుడు బీసీ కార్డు ప్రయోగం**

**- రప్పా...రప్పా...అంటూ ప్రజలను రెచ్చగొడుతున్న వైసీపీ శ్రేణులు**

**- రాబోయే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 సీట్లు కష్టమే...**

**- టీడీపీతోనే కురబలకు మేలు : మంత్రి సవిత**

**- ఘనంగా గుంటూరు జిల్లా కురుబ సామాజిక నూతన కమిటీ ప్రమాణస్వీకారం**

**గుంటూరు, నవంబర్ 30 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** అధికారంలో ఉన్న అయిదేళ్లు ఆయనకు బలహీన వర్గాలు గుర్తుకు రాలేదని, అవినీతి, అక్రమాల్లో పార్టీ నాయకులు కూరుకుపోయినప్పుడు బీసీలు గుర్తుకొస్తున్నారని జగన్ రెడ్డిపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీలను తప్పుడు కేసులు బనాయించి, జైల్లో బధించిన విషయం మరిచిపోయారా...? అని ప్రశ్నించారు. తమది బీసీల ప్రభుత్వమని, వెనుకబడిన తరగతులను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్పష్టంచేశారు.



కోర్టుకెళ్లినా, పెళ్లికెళ్లినా...ఇలా ఎక్కడికెళ్లినా రప్పా...రప్పా...అంటూ ఫ్లెక్సీలతో ప్రజలను రెచ్చగొడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న 11 సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తప్పు చేసిన వారెంతటి వారైనా చట్టం తన పని తాను చేసుకుపోతుందని వైసీపీ నేత జోగి రమేష్ అరెస్టునుద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులు
# రూ. 707.30 కోట్లు విడుదల

**హైదరాబాద్, నవంబర్ 30 (లక్ష్యం ప్రతినిధి) :** ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంభంసించిన రూ. 707.30 కోట్లు విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం బట్టి పక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు ఆర్థిక శాఖ అధికారులు నవంబర్ నెలకు సంబంధించి రూ.707.30 కోట్ల పెండింగ్ బిల్లులను శనివారం విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రతినెల రూ. 700 కోట్లకుపైగా నిధులను విడుదల చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా ఈనెల రూ. 707.30 కోట్లను ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఆర్థిక శాఖ విడుదల చేసింది. నవంబర్ తో వరుసగా నాలుగు నెలలుగా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల బకాయిలను చెల్లిస్తూ వస్తోంది. ఇందులో గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్స్, అడ్వాన్స్ లకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.

# పరకామణి కేసులో సంచలనం..!

(మొదటి పేజీ తరువాయి )

లోకాయుక్తలో ఈ కేసును రాజీ చేసిన వైఎస్సార్‌సీపీ నేతలు ఎవరు? వారెందుకు రాజీ చేశారు?" అంటూ ఆయన నిలదీశారు. అబద్ధపు సాక్ష్యాలు: "తమ తప్పులన్నీ చేసి, ఇప్పుడు సీఐడీ విచారణలో అబద్ధాలు చెబుతున్నారు" అని నేతలపై మండిపడ్డారు. భూమనపై ఆరోపణలు : "పరకామణి కేసు రాజీ వ్యవహారంలో భూమన కరుణాకర్ రెడ్డి ప్రమేయం ఎక్కువగా ఉందని ఆధారాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయన చెప్పే నీతి వ్యాఖ్యలను ఎవరూ నమ్మరు" అంటూ విమర్శించారు. మాజీ ఏవీఎస్ఓ అనుమానాస్పద మృతి : పరకామణి కేసులో ఫిర్యాదు చేసిన మాజీ ఏవీఎస్ఓ సతీశ్ కుమార్ అనుమానాస్పద మృతి వెనుక వైఎస్సార్‌సీపీ నేతల హస్తం ఉన్నట్లుగా తాము అనుమానిస్తున్నామని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**కోర్టు తీర్పుపై ప్రశంసలు**

పరకామణి కేసు మళ్లీ విచారణకు తెరతీయాలని హైకోర్టు సీఐడీని ఆదేశించిన తీరు అభినందనీయం అని సీపీఐ నేత నారాయణ ప్రశంసించారు. దీనితో ఈ కేసులో నిజాలు బయటకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇప్పుడు బీసీలు గుర్తుకొచ్చారా...?





(మొదటి పేజీ తరువాయి )

గుంటూరు నగరంలోని ఓ కన్వెన్షన్ సెంటర్ లో గుంటూరు జిల్లా కురుబ సామాజిక జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తమది బీసీల ప్రభుత్వమని స్పష్టంచేశారు. జగన్ రెడ్డి తన అయిదేళ్ల పాలనలో బీసీలను అన్ని విధాలా వేధించారన్నారు. అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారన్నారు. ఎందరో బీసీలను హత్యలు చేశారన్నారు. కల్తీ మద్యం ఘటనలో వైసీపీ నేత జోగి రమేష్ అరెస్టయ్యేసరికి జగన్ కు బీసీలు గుర్తుకు వస్తున్నారన్నారు. బీసీ కార్డుతో అవినీతి, అక్రమాలకు పాల్పగిన వారికి కాపాడుకోవాలని జగన్ కుట్ర పన్నుతున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. పెళ్లికి వెళ్లినా... కోర్టులకు వెళ్లినా... రప్పా..రప్పా అంటూ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ ప్రజలను వైసీపీ నేతలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా రావని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**టీడీపీతోనే కురుబలకు మేలు**

అంతకుముందు నగరంలోని జిన్నా టవర్ నుంచి శ్రీ స్వేర్ ఫంక్షన్ హాల్ వరకూ జరిగిన ర్యాలీలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఒపెన్ టాప్ జీప్ లో అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మార్గమధ్యంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అక్కడి నుంచి పాదయాత్రగా ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు అన్ని విధాల మేలు జరుగుతోందని స్పష్టంచేశారు. టీడీపీని స్థాపించిన తొలి నాళల్లో అన్న ఎన్టీఆర్ కురుబలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించారన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డిని రాజకీయంగా ఎంతో ప్రోత్సాహమందించారన్నారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు రాజకీయ ప్రోద్బలంతో తన తండ్రి 14 శాఖలకు మంత్రిగా పని చేశారన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కురుబలు తమ బిడ్డలతో ఉన్నత చదువులు చదివించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితను భారీ గజమాలతో కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. గుంటూరు జిల్లా కురుబ సామాజిక నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడు మర్రి సత్యనారాయణ, ఇతర సభ్యులను మంత్రి సవిత అభినందించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన విమలమ్మ బృందం ఆలపించిన గీతాలు ఆహూతులను ఉర్రూతులూగించాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గుంటూరు-1 ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, కురుబ సామాజిక వర్గ ప్రతినిధులు తట్టి అర్జునరావు, సూర్య నారాయణ మాస్టారు, కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, పి.లక్ష్మి, బి .యాదగిరి, దన్నే అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**మచిలీపట్నం నవంబర్ 30 లక్ష్యం న్యూస్**

దిత్వా తుఫాన్ నేపథ్యంలో కృష్ణా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. తుఫాన్ కారణంగా జిల్లాలో కూడా భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కలెక్టరేట్లో 08672-252399 నంబర్తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, రైతులు తాము పండించిన ధాన్యం తడిచిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

## 'హెచ్ఐవీ' నియంత్రణలో
# ఆంధ్రప్రదేశ్ ప్రథమం

(మొదటి పేజీ తరువాయి )

**అన్ని కార్యక్రమాల్లో పురోగతి**

న్యాకో వెల్లడించిన 2024-25 స్కోర్కార్డులో ఏపీ ప్రభుత్వం రెండోస్థానంలో ఉంది. హెచ్ఐవీ నియంత్రణకు సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాల్లో పురోగతి ఉన్నట్లు న్యాకో తెలిపిందని నీలకంఠరెడ్డి పేర్కొన్నారు.

**ఒక్కొక్కరిపై రూ.35వేల నుంచి రూ.40వేల వరకు వ్యయం**

ఒక్కో హెచ్ఐవీ కలిగిన వ్యక్తిపై ఏడాదికి ప్రభుత్వం సగటున రూ.35వేల నుంచి రూ.40వేల వరకు వ్యయంచేస్తోంది. సెంట్రల్ సెక్టార్ స్కీము కింద న్యాకో ద్వారా ఉచితంగా యాంటీ రిట్రోవైరల్ థెరపీ మందులు వస్తున్నాయి. వైరల్ లోడు (శరీరంలో హెచ్ఐవి ఇన్ఫెక్షన్ సాయి గుర్తింపు) పరీక్షలు, ఇతర వాటికి కలిపి ప్రతి నెలా ఒక్కొక్క హెచ్ఐవీ పేషంటుకు నెలకు రూ.3వేల నుంచి రూ.3,500 వరకు వ్యయమవుతోంది. ప్రతినెలా ప్రస్తుతం 2,38,760 మంది మందులను రాష్ట్ర వ్యాప్తంగా 59 ఏఆర్టీ కేంద్రాల ద్వారా పొందుతున్నారు. మందులను క్రమం తప్పకుండా వాడుతున్న వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. 2004లో మొదటి కేసు గుంటూరు నగరంలో నమోదైంది. సదరు వ్యక్తి మందులు వాడుతూ ఇప్పటికీ మెరుగైన జీవనాన్ని సాగిస్తున్నారు.

**సంపూర్ణ సురక్ష కేంద్రాల ద్వారా..!**

హైరిస్కు బిహేవియర్ (మల్టీపుల్ పార్టనర్స్) ఉండి హెచ్ఐవీ పరీక్షల్లో నెగిటివ్ వస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తంచేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 13 'సంపూర్ణ సురక్ష కేంద్రాలు పైలటు ప్రాజెక్టు కింద 'న్యాకో' ద్వారా గత ఏడాది నుంచి నడుస్తున్నాయి. సుమారు 35వేల మందికి ఇప్పటి వరకు ఈ కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్, హెచ్ఐవీ, ఇతర పరీక్షలు చేస్తున్నారు. హైరిస్క్ (సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, ఇంజెక్టింగ్ (డ్రగ్ యూజర్స్), ట్రాన్సజెండర్స్,



మైగ్రంట్సు అండ్ ట్రక్కర్స్) గ్రూపులో ఉన్న వారికి ఏడాదిలో రెండుసార్లు హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 109 ఎన్జీఓలు పనిచేస్తున్నాయి.

## దివిసీమలో జోరు అందుకున్న ధాన్యం కొనుగోలు
# ధాన్యం తరలింపును పరిశీలించిన యువ నేత మండలి రాజా



**అవనిగడ్డ నవంబర్ 30 లక్ష్యం న్యూస్**

ద్వితా తుఫాన్ నేపథ్యంలో ఆదివారం దివిసీమలో ధాన్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. కోడూరు మండలం నుంచి ధాన్యం పెద్ద ఎత్తున లారీల్లో తరలివెళుతోంది. ఈ సందర్భంగా నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ కోడూరు, లింగారెడ్డిపాలెం గ్రామాల్లో పర్యటించి ధాన్యం తరలింపులు పరిశీలించారు. రైతులు, అధికారులు, నాయకులు, మిల్లర్లతో మాట్లాడి క్షేత్రస్థాయిలో అడ్డంకులు పరిష్కరించారు. ప్రభుత్వం జీపీఎస్ నిబంధనకు ఉపశమనం ఇచ్చిన నేపథ్యంలో పెరిగిన వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని వెంకట్రామ్ కోరారు. కోడూరు మండలంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసిన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో సాధ్యమైనంత వేగంగా ధాన్యం మొత్తం మిల్లులకు తరలించే ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

# సభ్యుల ఆమోదంతోనే పనులను మంజూరు చేయాలి - జెడ్పీ చైర్ పర్సన్

**మచిలీపట్నం: నవంబరు 30 లక్ష్యం న్యూస్**

జిల్లా పరిషత్ నిధులతో చేపట్టే పనులకు సంబంధించి జడ్పీ చైర్ పర్సన్, పాలక సభ్యుల ఆమోదం ప్రకారమే సరైన నిర్ణయాలు తీసుకోవాలని జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం మచిలీపట్నం నగరంలోని జెడ్పీ కన్వెన్షన్ హాల్లో జడ్పీ చైర్పర్సన్ అధ్యక్షత కృష్ణా జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలాక్కియ, నూజివీడు సబ్ కలెక్టర్ బి వినూత్న పాల్గొన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ తో పాటు పాలక సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా మంజూరైన 424 పనులను అర్ధాంతరంగా ఎందుకు నిలుపుదల చేశారని చైర్ పర్సన్, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడును ప్రశ్నించారు. ఈ క్రమంలో సంబంధిత ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకోవాలని వైస్ చైర్మన్లు గుడిమళ్ళ కృష్ణంరాజు, గరికిపాటి శ్రీదేవి ఇతర ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభా వేదిక వద్ద బైఠాయించారు. ఈ అంశంపై సుదీర్ఘ వాదనల అనంతరం, సభ్యుల కోరిక మేరకు జడ్పీ సీఈవో సవరణ ఉత్తర్వులను జారీ చేశారు. ఆయా పనుల్లో కొన్ని పూర్తి కాగా, మరికొన్ని గ్రౌండ్ అయ్యి వివిధ దశల్లో ఉన్నప్పటికీ చాలా వరకు పనులు మొదలు పెట్టనట్టుగా ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని జెడ్పీ చైర్ పర్సన్ అన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నివేదిక తయారీ లోపం కారణంగా ఈ సమస్య తలెత్తినట్లు జెడ్పి సీఈవో సభ్యులకు ఈ సందర్భంగా వివరించారు. సవరించిన ఉత్తర్వుల ప్రకారం పూర్తయినవి అదేవిధంగా, వివిధ దశల్లో ఉన్న పనులకు నిధులను సమకూరుస్తూ, ప్రారంభం కానీ పనులకు నిధులు లభ్యతను బట్టి జడ్పీ చైర్పర్సన్ సూచించిన ప్రకారం ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేయడం జరుగుతుందని జెడ్పి సీఈవో తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు చేపట్టిన పనులను వారితో చర్చించకుండా తాత్కాలికంగా నిలిపివేస్తూ ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం ఎంత మాత్రం సరైనది కాదని శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణకుమార్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పనులు చేయించుకుని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా ఉండటం సరైనది కాదనే ఉద్దేశంతోనే నిధుల లభ్యత ఆధారంగా పనులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నిధులు అందుబాటులో లేని పరిస్థితుల్లో కొన్నిసార్లు పనులను తాత్కాలికంగా నిలిపివేసి, నిధులు సమకూరినప్పుడు మరల ఆయా పనులను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల ఉమ్మడి కృష్ణ జిల్లా అధికారులు, ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం కు విశేష స్పందన:

**నందిగామ నియోజకవర్గం నవంబర్ 30 లక్ష్యం న్యూస్**

ఈ రోజు మాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శంకర కంటి ఆస్పత్రి పెద్ద కాకాని వారి సౌజన్యం తో, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ వైద్య శిబిరం కు ఏటిపట్టు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు, వైద్య పరీక్షలకు 150 మంది హాజరు కాగా , 38 మందిని ఆపరేషన్ కి సిపార్సు చేసారు . ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ శ్రీ కొమ్మినేని రవిశంకర్ , డాక్టర్ శృతిక , ఏటిపట్టు గ్రామాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , శంకర్ కంటి వైద్య సిబ్బంది, పాల్గొనడం జరిగింది.



# నిబద్ధత గల అధికారి వెంకటేశ్వరరావు... అగ్నిమాపక శాఖ డీజీ రమణ


**మంగళగిరి నవంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**

ఆత్మకూరు హ్యాపీ రిసార్ట్స్ లో ఆదివారం గతంలో మంగళగిరి ఫైర్ ఆఫీసర్ గా పనిచేసి, ప్రస్తుతం సత్తెనపల్లి ఫైర్ ట్రైనింగ్ సెంటర్లో జిల్లా ఫైర్ ఆఫీసర్ గా పనిచేస్తూ పదవి విరమణ చేస్తున్న నల్లూరి వెంకటేశ్వరరావు పదవి విరమణ సభ జరిగింది. సభకు పెద్దాపురం ఏడీఎఫ్ఓ శ్రీహరి జగన్నాథం అధ్యక్ష వహించారు. ముఖ్య అతిథులుగా అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ, అడిషనల్ డైరెక్టర్ జీ శ్రీనివాసులు హాజరయ్యారు. డైరెక్టర్ జనరల్ రమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చిన్న కుటుంబం నుంచి వచ్చి, వెంకటేశ్వరరావు ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కృషి, పట్టుదల, అంకితభావంతో తమ విధులను నిర్వహించారన్నారు. సత్తెనపల్లిలో ఫైర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నిర్మాణం జరిగే సమయంలో సెంటర్ నిర్మాణంకు ఆయన సహకారం, కృషి అభినందనీయమన్నారు. ఆయన శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో సాగాలని ఆయన ఆకాంక్షించారు. అడిషనల్ డైరెక్టర్ జీ శ్రీనివాసులు మాట్లాడుతూ వెంకటేశ్వరావులోని పట్టుదల, కృషి, నిబద్ధత, అంకితభావం పలువురి అధికారులకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ అగ్నిమాపక శాఖ అధికారులు జిలాని, ఈ స్వామి, భూపాల్ రెడ్డి, వివిధ జిల్లాల ఫైర్ ఆఫీసర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వరరావు, శ్రీమతి సుజాత దంపతులను డైరెక్టర్ జనరల్ వెంకటరమణ, అధికారులు శాలువాలు, గజమాలలతో సత్కరించారు.



# ఎర్రబాలెం శివారులో బహిరంగంగా మద్యం సేవించినవారిపై కేసులు నమోదు

**- తాగిన సీసాలను పగలగొట్టి ప్రమాద పరిస్థితులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు - ప్రశాంతికి భంగం వాటిల్లేల వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది- మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**





**మంగళగిరి నవంబర్ 30 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామ శివారు ప్రాంతంలోని పెనుమాక రోడ్, డొంక రోడ్ల వెంబడి బహిరంగంగా మద్యం సేవిస్తున్న పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు మంగళగిరి గ్రామీణ స్థాయి చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు... కోర్టు ముందు హాజరపరిచి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందువల్ల బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, అమర్యాదగా ప్రవర్తించడం, తాగిన సీసాలను పగులగొట్టి ప్రమాద పరిస్థితులు సృష్టించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించనున్నట్లు ఆయన హెచ్చరించారు. ప్రజలు ఎవరూ బహిరంగంగా మద్యం సేవించరాదని, ఇలాంటి చర్యలు గమనించిన వెంటనే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్ హెచ్చరించారు.

# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట నవంబర్ 30లక్ష్యం న్యూస్**
ముఖ్యమంత్రి సహాయ నిధి సాయంతో పేదల ప్రాణాలు నిలబడుతున్నందుకు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరిసేలా చేయడంకూటమిప్రభుత్వానికి ఎంతో సంతోషంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆయన నివాసం లో నాదెండ్ల మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. 19 మంది లబ్ధిదారులకు రూ.7.1 లక్షల విలువైన నగదు చెక్కుల్ని స్వయంగా పంపిణీ చేశారు. అనారోగ్య బాధితులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అలానే ముందస్తు చికిత్స నిమిత్తం పట్టణానికి చెందిన మూడవత్ లక్ష్మీ భాయి కి 70వేల రూపాయల ఎల్ ఓ సి నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి సత్యనారాయణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, వలేటి హిమవంతరావు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# “హీరో” అనే పదం డ్రగ్ కంటే ప్రమాదకరం చర్యలు తీసుకోండి

**- సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్**
**- రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ**



**చిలకలూరిపేట నవంబర్ 30లక్ష్యం న్యూస్**
“హీరో” ఆరాధన వలన బాల్య దశ నుండి మన యువత భవితకు నష్టం వాటిల్లుతున్నదని, “హీరో” పదం డ్రగ్ కంటే ప్రమాదకరంగా మారిందని చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ వ్రాశారు. సినిమాలో నటించే వారిని లీడ్ యాక్టర్, లీడ్ యాక్ట్రెస్ అని కాకుండా హీరో అనే పదం వాడటం వలన హై స్కూల్ స్థాయి నుండి కాలేజీ విద్యార్థుల వరకు అందరి మానసిక స్థితి పై తీవ్రమైన ప్రభావం చూపుతుందని లేఖలో పేర్కొన్నారు. ఆ కారణం చేత మన యువత విలువైన సమయాన్ని, బంగారు భవిష్యత్తుని పాడు చేసుకుంటున్నారని, సినిమాలో నటించే నటులు అభినయించే పాత్రలను బట్టి “కథానాయక పాత్రధారులు” లేక “హీరో పాత్రధారి” అని సంబోధించడానికి బదులుగా, నేటి ఎంటర్టైన్మెంట్ మీడియా “హీరో” అనే పదం ఉపయోగిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా, సినిమాలోని లీడ్ యాక్టర్స్ వాళ్లకు వాళ్లే బిరుదుగా ఏదో ఒక స్టార్ అని పెట్టుకోవడం పరిపాటిగా మారిందని అన్నారు. విద్యార్థులు హై స్కూల్ స్థాయి నుండి నటీనటులను మరి ముఖ్యంగా హీరో పాత్రధారులను ఆరాధ్యులుగా భావిస్తున్నారనే విషయాన్ని గుర్తించడానికి మనకి చాలా ఉదాహరణలు చెప్పుకోవచ్చు అని అన్నారు.
దేశం కోసం ప్రాణాలర్పించే సైనికుల కంటే, దేశానికి అన్నం పెట్టే రైతన్నల కంటే, తల్లిదండ్రుల కంటే ఆర్టిస్టుల ఎంతో గొప్ప వాళ్ళుగా చూస్తున్నారని అన్నారు. కథానాయక పాత్రధారులకి 200 కోట్లు, 300 కోట్లు రెమ్యూనరేషన్ కారణం చేత సినిమా ఖర్చు పెరిగిపోతుందని గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టకుండా, పది రూపాయల మొక్కజొన్న పేలాలు వేయించి సగటు ప్రేక్షకుడి దగ్గర %=౦%. 600/- వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. అందువలన సగటు ప్రేక్షకుడు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. సినిమా ఖర్చు పెరగడానికి ప్రధాన కారణమైన ప్రధాన పాత్రధారుల వేతనాలతో పాటు ఇతర పాత్రధారుల వేతనాలను నిర్ణయించుటకు పరిశ్రమ నిబంధనలను పాటించే విధంగా విధివిధానాలను ప్రభుత్వము రూపొందించి అమలు చేయాలి. ఈ విధివిధానాల అమలుపై పర్యవేక్షణ స్థాయి అధికారులతో కూడిన సంస్థలను ఏర్పాటు చేయాలి. ఎంటర్టైన్మెంట్ మీడియా క్రియేట్ చేసిన హైప్ వలనే కథానాయక పాత్రధారులు 200 కోట్లు, 300 కోట్లు ఒక్కొక్క సినిమాకు తీసుకుంటున్నారు. ఐబొమ్మ సినిమా పైరసీ చట్ట ప్రకారం నేరం అయినప్పటికీ సామాన్య ప్రజలు రవిని ఎంతలా అభిమానిస్తున్నారో మనం చూస్తున్నాం. ఇప్పటికైనా ఎంటర్టైన్మెంట్ మీడియాలో కథానాయక పాత్రధారులు లేదా హీరో పాత్రధారి అని మాత్రమే సంబోధించే విధంగా చర్యలు తీసుకోవాలి. “హీరో” అనే పదం వాడటం ఆపాలని, అంతేకాకుండా నటులు వాళ్లకై వాళ్ళు పెట్టుకున్న స్టార్ అనే పదాలను పత్రికల్లోను, ఎంటర్టైన్మెంట్ మీడియాలో నియంత్రించాలని కోరారు. థియేటర్లోకి కనీస అవసరాలు డ్రింకింగ్ వాటర్, బిస్కెట్స్ లాంటి స్నాక్స్ అనుమతించాలని, లేదా ఎమ్మార్పీ రేట్లుకు, డ్రింకింగ్ వాటర్, బిస్కెట్స్, స్నాక్స్ (%×యా×% ధ్రువీకరించిన) అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనల ప్రకారం వెహికిల్ స్టాండ్స్ లో రుసుము వసూలు చేయరాదు. కానీ, ఆ నిబంధన ఎక్కడ అమలు కావడం లేదు, అమలు జరిగేలా చూడాలని, వెహికల్ స్టాండ్ లో రుసుము చెల్లించనవసరం లేదు అని బోర్డులు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇప్పటికైనా ఆ దిశగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని, తద్వారా యువత భవిత అభివృద్ధి వైపు అడుగులు వేయడానికి మార్గం సుగమం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, మురకొండ వెంకట్రావు, వెంకటేశ్వర్ రెడ్డి, అడపా రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 గాను రంగోలి కార్యక్రమం

**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యొక్క ఆదేశానుసారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 లో భాగంగా పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో భాగమైన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్ (దిశ) ఆధ్వర్యంలో నరసరావుపేట పి ఎన్ సి అండ్ కేఆర్ కాలేజీ ఆవరణలో రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలేజీ నర్సింగ్ విద్యార్థులు మరియు వివిధ ఎన్జీవో సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ టీబి ఆఫీసర్ డాక్టర్ మాధవి లత మాట్లాడుతూ జిల్లాలోని ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో పనిచేసే ఎన్జీవో సంస్థలు పాల్గొంటూ రంగోలి కార్యక్రమం ద్వారా వివిధ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి పై అవగాహన కల్పించడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో దిశ స్టాఫ్ మరియు టి ఐ ఎన్జీవో స్టాఫ్ సిఎస్సి 2.0 స్టాఫ్ మరియు లింక్ వర్కర్ల స్టాఫ్ పాల్గొనడం జరిగింది.



# ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు

- బాస్కెట్ బాల్ ఉమెన్ టోర్నమెంట్ %-% విజేత మౌనిక
- అభినందనలు తెలిపిన ఎంఏఎం విద్యాసంస్థల అధినేత మేదరమెట్ల శేషగిరిరావు, రాఖీ కమ్యూనికేషన్స్ అధినేత నల్లపాటి రామచంద్ర ప్రసాద్





**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట రిపోర్టర్ యం.మల్లికార్జునరావు, ధర్మపతి యం.మౌనిక వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం ఆరేపల్లి ముప్పాళ్ళ ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బాస్కెట్ బాల్ ఉమెన్ టోర్నమెంట్ మరియు యూనివర్సిటీ సెలక్షన్స్ శుక్రవారం, శనివారం రెండు రోజులు నిర్వహించారు. ఈ టోర్నమెంట్ సెలక్షన్స్ లో ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు విజేతాలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ దాసరి సూర్యనారాయణ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ప్రీతం ప్రకాష్, ఉమ్మడి ఏడుకొండలు, చావలి శ్రీనివాసరావు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మేదరమెట్ల శేషగిరిరావు విద్యార్థులను అభినందించారు. టిడిపి నాయకులు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రాఖీ కమ్యూనికేషన్స్ అధినేత నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మా సంస్థలో పనిచేస్తున్న మల్లికార్జున భార్యకు బహుమతి రావడం చాలా సంతోషకరంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు సమాజంలో ఆడపిల్లలు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని వారి కలలను ప్రోత్సహించాలని కోరారు.

# పెడన నియోజకవర్గం బంటుమిల్లు లో విజయవంతంగా జరిగిన సంఘటన్ సీజన్ అభియాన్ కార్యక్రమం

**(లక్ష్యం న్యూస్)::**ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈ రోజు పెడన నియోజకవర్గంలో బంటుమిల్లు గ్రామం విజయలక్ష్మి కన్వెన్షన్ నందు సంఘటన్ సీజన్ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. మహారాష్ట్ర నుండి క్రిష్ణాజిల్లాకు ఏఐసీసీ అబ్జర్వర్‌గా వచ్చిన శ్రీ సంజయ్ దత్ గారు, అలాగే శ్రీపతి ప్రకాశం గారు, ఎలిజా గారు, హర్షద్ గారు బంటుమిల్లి గ్రామానికి విచ్చేసి జిల్లా కాంగ్రెస్ బలోపేతం మరియు జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతం కోసం ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంజయ్ దత్ గారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠంగా నిలబడేందుకు కృషి చేసిన సీనియర్ నాయకులు మళ్లీ ముందుకు వచ్చి పార్టీకి బలాన్నివ్వాలని కోరారు. రాహుల్ గాంధీ గారు జాతీయస్థాయిలో, వైఎస్ షర్మిల గారు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని, వారికోసం ప్రతి కార్యకర్త నిలబడాలని ఆయన కొనియాడారు. శ్రీపతి ప్రకాశం గారు మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో పంచాయతీలు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లను కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ




గెలిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హర్షద్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు ప్రతి వర్గాన్ని సమానంగా గౌరవించే



పార్టీ అని, మూడు నాలుగు పేర్లతో ఉన్న చిన్నచిన్న పార్టీలకు ప్రజల్లో స్థిరమైన విశ్వాసం లేదని తెలిపారు. ఈ సమావేశంలో పెడన నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ శొంఠి నాగరాజు మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పిసిసి అధ్యక్షురాలి ఆదేశాల మేరకు వైసీపీ, టిడిపి పార్టీల్లో అసంతృప్తి చెందిన బలమైన నాయకులను కాంగ్రెస్‌లోకి తీసుకురావడానికి చర్యలు ప్రారంభించామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏం చేయలేకపోయిందని, జగన్ ప్రభుత్వం దోచుకోవడం%–%దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమీ చేయలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, ప్రస్తుతం ఉన్న మండలాధ్యక్షులు, కౌన్సిలర్లు ఎమ్మెల్యేలు, చైర్మన్ల స్థాయికి ఎదగనున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఉన్న వారు ఇప్పుడే ఇతర పార్టీల్లో ఉన్నప్పటికీ, వారు అందరూ కాంగ్రెస్ నుంచే ఆవిర్భవించిన నాయకులేనని గుర్తుచేశారు. త్వరలోనే కాంగ్రెస్ పాత వైభవం తిరిగి వస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, వైద్యులు, ఎస్సీ సంఘ నాయకులు, మైనారిటీ సంఘ ప్రతినిధులు, బీసీ సంఘ నేతలు, జర్నలిస్టులు, రైతు సంఘాల నాయకులు పాల్గొని పార్టీ బలోపేతంపై తమ అభిప్రాయాలను, సూచనలను తెలియజేశారు.

# రైతులకు వ్యవసాయ శాఖ వారి విజ్ఞప్తి




**చల్లపల్లి నవంబర్ 30 లక్ష్యం న్యూస్**
దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం, సోమవారం మరియు మంగళవారం వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు ఈ మూడు రోజులు పాటు తాత్కాలికంగా వరి కోతలను వాయిదా వేసుకోవాలని, కోత కోసి పనల మీద ఉన్న వరిని వెంటనే కుప్పలు వేసుకొని పరదాలతో కప్పుకోవాలని, మెరక ప్రదేశాల్లో ఆరబెట్టుకుంటున్న వరిని బస్తాల్లోకి నింపుకొని సురక్షిత ప్రదేశంలకు తరలించుకోవాలని, పంటను కాపాడుకోవటానికి కావల్సిన గోనె సంచులు, వాహనాలు, టార్పాలిన్ పట్టాలు, గోడౌన్లను అందుబాటులో ఉంచటం జరిగినది. మరింత సమాచారం కొరకు ధాన్యం కొనుగోలు కేంద్రంను సంప్రదించగలరు. చల్లపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి ఓ ప్రకటనలో కోరారు

# రైతులు వరికోతలు నిలుపుదల చేయండి..

**- ప్రతి ధ్యానం గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**- ధాన్యం రాశులు పరిశీలించిన.**
**- ఇన్చార్జి తాహశీల్దార్ జె.కిరణ్మయి.**

**కోడూరు నవంబర్ 30 లక్ష్యం న్యూస్**
తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయిని వాతావరణం శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయటంతో, రైతులు ఎవరు వరికొతలు నిలుపుదల చేయాలని, కోడూరు ఇన్చార్జి తాహశీల్టార్ కిరణ్మయి తెలిపారు..ఆదివారం ఉదయం మండలం లో పలు గ్రామాల్లో వరికొతలు కోసిన ధాన్యం రాశులు పరిశీలించారు .లిరైతులు అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు సమకూర్చటం జరిగిందని అన్నారు.ప్రతిధాన్యం గింజలు ప్రభుత్వం కొనుగోలు చేయటం జరిగిందని అన్నారు.రైతులు ఎవరు దాళాలచెతులో మోసపోవద్దుని తెలిపారు

# భక్తులతో పోటెత్తిన మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం







**మోపిదేవి నవంబర్ 30 లక్ష్యం న్యూస్**
ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరజిల్లుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం భక్తులతో పోటెత్తింది రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో మోపిదేవి తరలి రావడంతో దేవాలయ ప్రాంతం భక్తజన సందోహముగా మారింది భక్తులు తెల్లవారుజాము నుండి క్యూలో నిలిచి నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు తీర్చుకోవడంతోపాటు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో భక్తులు క్యూలో నిలిచి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ ప్రాంగణము లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో భక్తులు పాల్గొన్నారు

# ధాన్యపు రాశులపై పరదాలతో రక్షణ






**చల్లపల్లి నవంబర్ 30 లక్ష్యం న్యూస్**
తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో కృష్ణా జిల్లా దివిసీమలో ఆదివారం మధ్యాహ్నం నుండి మొదలైన చిన్నపాటి వర్షంతో రైతులు ఆందోళన చెందారు చల్లపల్లి 216%ఝ% జాతీయ రహదారిపై రైతులు పొలాల్లో నూర్చిన ధాన్యాన్ని తరలించి రాశులుగా పోసి ఆరబెట్టారు ఆరబెట్టిన ధాన్యం కురుస్తున్న వర్షానికి ఎక్కడ తడిసి దెబ్బతింటుందోనని రైతులు ధాన్యపు రాశులపై పరదాలు కప్పి రక్షణ కల్పించారు

# తుఫాను ముప్పుతో అప్రమత్తంగా పోలీస్ యంత్రాంగం . .

## ప్రజలు అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రండి

**గుంటూరు నవంబర్ 30 (లక్ష్యం న్యూస్ )** తుఫాన్ ప్రభావంతో జిల్లాలోని అన్ని పోలీస్ డివిజన్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు .ఆదివారం ఆయన కంట్రోల్ రూమ్ ,హెల్ప్ లైన్ వివరాలను ప్రకటించారు.దిత్వా తుపాను ప్రభావం దృష్ట్యా గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరపున కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు.తుఫాన్ తో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉన్నామన్నారు. ఆ దిశగా పోలీస్ యంత్రాంగాన్ని సమాయాతం చేశామన్నారు. అలాగే ఏవైనా అనూహ్య పరిస్థితులు ,ప్రమాదాలు వైపరీత్యాలు వాటిల్లితే ,సత్వరమే అక్కడికి వెళ్లి నియంత్రించేందుకు, ప్రాణ ,ఆస్తులను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఇతర శాఖల తో సమన్వయంగా ముందుకు సాగుతున్నట్లు ఎస్పీ జిందాల్ వివరించారుతుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి, వారికి సహాయక చర్యలు అందించటానికి గుంటూరు జిల్లా మరియు జిల్లాలోని ప్రతి పోలీస్ సబ్ డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ కొరకు పోలీస్ అధికారులు మరియుసిబ్బందినినియమించామన్నారుపోలీస్ సబ్‌డివిజన్‌ల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్లు:లి

ఈస్ట్ సబ్‌డివిజన్ 0863-2223353
వెస్ట్ సబ్‌డివిజన్ 0863-2241152 / 0863-2259301
నార్త్ సబ్‌డివిజన్ %- ? 08645-237099
సౌత్ సబ్‌డివిజన్ %- ? 0863-2320136
తెనాలి సబ్‌డివిజన్ %- ? 08644-225829
తుళ్లూరు సబ్‌డివిజన్ %- ? 08645-243265
జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: ? 0863-2230100

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రమాదకర వంతెనలు, బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.
ప్రధాన రహదారులు, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అత్యవసర స్పందన బృందాలను నియమించామన్నారు.
ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప గృహాల నుండి బయటకు రాకుండా పోలీస్ వారికి సహకరించాలనికోరారు
గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరఫున తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు, ముంపు ముప్పు ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ అన్ని స్థాయిల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిఅయ్యాయన్నారు.
ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం జిల్లా స్థాయిలో, అలాగే ప్రతి పోలీస్ సబ్‌డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు




ఏర్పాటుచేసామన్నారు. ప్రతి కంట్రోల్ రూమ్‌కు సీఐ మరియు ఎస్సైలను నోడల్ అధికారులుగా నియమించి, వారి పర్యవేక్షణలో ఎస్సైలు, సిబ్బంది నిరంతర విధుల్లో ఉంటారని ఎస్పీ వకుల్ జిందాల్ వివరించారు.

# "మీకోసం" వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు



**గుంటూరు, నవంబరు 30 (లక్ష్యం న్యూస్)**
మీకోసం వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్కోరారు.

# పదవి విరమణ చేసిన వ్యాయామ ఉపాధ్యాయుని సన్మానించిన మర్రి రాజశేఖర్





**యడ్లపాడు నవంబర్ 30 లక్ష్యం న్యూస్**
మండలం లోని లింగారావుపాలెం గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ పదవీ విరమణ చేస్తున్న జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మెడబలిమి మేరీ సౌరీలు రిటైర్మెంట్ వేడుకలలో ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులుమర్రి రాజశేఖర్ పాల్గొని, మాట్లాడుతూఉపాధ్యాయ వృత్తిలో ఉండి రిటైర్ అవుతూ మరి ఇంతమంది గ్రామస్తులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు అంతేగాక విద్యాశాఖలో పనిచేస్తున్నటువంటి అధికారులు ఇంతమంది సమక్షంలో జరగడం చాలా అభినందనీయమని అన్నారు. అలాగే ప్రతి ఉద్యోగి రిటైర్మెంట్ ఫంక్షన్ జరుపుకోవడం అనేది జీవితంలో 30 సంవత్సరాల సర్వీసు చేసినదానికి గుర్తింపుగా తృప్తిగా జరగాలని కోరుకుంటాడు అది మేరి శౌరీలు విషయంలో నిజమైందని అన్నారు.ఆమె చేసినటువంటి సర్వీస్ అంతా కూడా స్కూల్లో పనిచేసినటువంటి ఉపాధ్యాయులు కానివ్వండి గ్రామస్తులకు కానివ్వండి స్కూల్లో చదువుకునే విద్యార్థులకు కానివ్వండి ఆమె ద్వారా అందినటువంటి సేవలు ప్రతి ఒక్కరి మనసుల్లో నిలిచిపోయాయి. అందువల్లనే గతంలో పనిచేసినటువంటి ఆ స్కూల్స్ నుండి కానీ అలాగే గత 3 సంవత్సరాల నుండి స్కూల్ నుండి కానీ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే కాకుండా గ్రామస్తులంతా కలిసి వచ్చి ఆమె సన్మాన వేడుకను ఇంత ఘనంగా నిర్వహించారని అన్నారు.ఈ సందర్భంగా పదవి విరమణ చేయుచున్న మేరీ శౌరీలు మర్రి రాజశేఖర్ గురించి మాట్లాడుతూ మర్రి రాజశేఖర్ కు నా ప్రత్యేక ధన్యవాదాలు అంటూ ఇది మీ అందరికీ తెలిసిన విషయమే అయినా మరలా నేను చెబుతున్నాను.మర్రి రాజశేఖర్ సింపుల్ జెంటిల్ మెన్ అని ప్రస్తుత రాజకీయ నాయకులందరూ సేవచేస్తూ ఆస్తులు సంపాదిస్తూ ఆడంబరంగా జీవిస్తున్నారు. కానీ ఆయన నిజాయితీగా నిస్వార్థంగా నిరాడంబరంగా జీవిస్తున్న గొప్ప వ్యక్తి అని అలాంటివారు ఈరోజు నా రిటైర్మెంట్ పంక్షన్ కి రావడం నన్ను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంటనంబూరు శివరామకృష్ణ,ఆలోకం లక్ష్మీ నారాయణ, ఆలోకం శ్రీనివాసరావు,షేక్ మహబూబ్ సుభాని, మండెపూడి శ్రీనివాసరావు,రావూరి నాగేశ్వరరావు,కొల్లా పేరయ్య,మద్దుకూరి మల్లిఖార్జునరావు, కోయ సీతారామయ్య, నంబూరి బ్రహ్మం, మండెపూడి అప్పారావు,షేక్ పేషు,నంబూరి సురేష్ బాబు, షేక్ నాగూర్ తదితరులున్నారు

# పసుమర్రు గ్రామంలో కోడిపందాలు

## -నలుగురు పట్టివేత.




చిలకలూరిపేట నవంబర్ 30లక్ష్యం న్యూస్
రూరల్ మండల పరిధిలోనిపసుమర్రు గ్రామ లో జగనన్న ప్లాట్స్ వద్ద కోడిపందేలు జరుగుతున్నాయని వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి నలుగురిని పట్టుకున్నారు.రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీలలో 2500 రూపాయల నగదు, రెండు కోడి పుంజులు, మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనపరుచుకున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మండల పరిధిలో ఎవరైనా కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అనిల్ కుమార్ హెచ్చరించారు.

# నేర ప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలి







**- రౌడీ షీటర్లు మరియు నేర చరిత్ర గల వారి కదిలికలపై నిరంతరం నిఘా**
**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు**

**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాలమేరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలవారికి,నరసరావుపేట ఇంచార్జ్ డి.ఎస్.పి ఎం.హనుమంతరావు ఆధ్వర్యంలో నరసరావుపేట 1వ పట్టణ, 2వ పట్టణ, నరసరావుపేట రూరల్, చిలకలూరిపేట టౌన్, వినుకొండ టౌన్, వినుకొండ రూరల్, ఈపూరు, శావల్యాపురం నుండి హాజరు అయిన రౌడీషీటర్ల కు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తిని మానుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ కు వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా లోని ఎస్ఐ లు, సీఐ లు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మర్రి రాజశేఖర్ జూలకంటి బ్రహ్మారెడ్డి



**చిలకలూరిపేట నవంబర్ 30లక్ష్యం న్యూస్**
పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్తె వివాహ నిశ్చయ తాంబూలాల వేడుక పొన్నూరు పట్టణంలోని పరంధయ్య కన్వెన్షన్ సెంటర్ లో జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి హజరై కాబోయే నూతన వధూవరులు వైదీప్తి - కెవిన్ రామ్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దోమల నియంత్రణకు డ్రోన్ ద్వారా మాలాథియన్ స్ప్రే



**నరసరావుపేట రొంపిచర్ల మండలం నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
రొంపిచర్ల మండలం నల్ల గార్లపాడు గ్రామంలో ప్రజలు దోమల బారినపడి మలేరియా, టైఫాయిడ్ బారిన పడకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నల్ల గార్లపాడు గ్రామ వ్యాప్తంగా డ్రోన్ ద్వారా మాలాథియన్ మందును స్ప్రే చేయించారు. గ్రామస్తులందరూ వీధులలో ఉండే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి గ్రామ శుభ్రతకు కృషిచేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# నల్లమడ డ్రైన్ పరిశీలించిన అధికారులు..



**బాపట్ల రూరల్ నవంబర్ 30( లక్ష్యం న్యూస్ ):**
దిత్వా తుఫాన్ ప్రభావం వలన బాపట్ల జిల్లాకి ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మేజర్ , మీడియం, మరియు మైనర్ ఇరిగేషన్ కాలువలు సజావుగా పారుదల జరుగుతుందీ లేనిది ఈరోజు ఆర్డీవో గ్లోరియ, డీఎస్పీ రామాంజనేయులు, తహసీల్దార్ ఎస్.కె సలీమా మరియు మండల సర్వేయర్ లక్ష్మి నారాయణ బాపట్ల అప్పికట్ల పాయింట్ దగ్గర నల్లమడ డ్రైన్ ను ఆదివారం పరిశీలించడం జరిగింది అని అన్నారు.ఎటువంటి సమస్య వచ్చినా ఇరిగేషన్ మరియు డ్రైనేజ్ అధికారులు సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవలసిన దిగా ఆర్డీవో గ్లోరియ సూచించారు

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

సోమవారం 1-12-2025

# చీరాల బీచ్ లు క్లోజ్ - ఆర్డీఓ



**చీరాల నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)**

దిత్వా తుఫాను నేపథ్యంలో చీరాల తీరప్రాంత గ్రామాలలోని అన్ని బీచ్ లను మూసివేస్తున్నట్లు చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ తెలిపారు.డివిజన్ పరిధిలోని చీరాల వాడరేవు, రామాపురం కటారి వారి పాలెం పొట్టి సుబ్బయ్య పాలెం నా వద్ద ఉన్న అన్ని బీచ్ లను ఆదివారం నుండి మంగళవారం వరకు మూసివేస్తున్నట్లుగా సముద్ర స్నానాలను నిషేధిస్తున్నట్లుగా ప్రకటించారు. దూర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల నుండి సముద్ర స్నానాలకై వచ్చేవారు ఈ విషయాన్ని గమనించి, రెవెన్యూ సిబ్బంది, పోలీసు వారితోనూ సహకరించాలని కోరారు.

# సీనియర్ నటుడు నరేష్ ను కలిసిన సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు





**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట రావిపాడు రోడ్డు లోనీ %ఎ%6 హెటల్ లో న్యూ మాంగ్స్ కుంగ్ ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ అవార్డ్స్ మరియు బ్లాక్ బెల్ట్ అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ దర్శకురాలు గిన్నిస్ బుక్ అవార్డ్ గ్రహీత స్వర్గీయ విజయ నిర్మల కుమారుడు సీనియర్ నటుడు నరేష్ నరసరావుపేట పట్టణానికి విచ్చేసిన సందర్భంగా టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్‌బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండి. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో హీరో నరేష్ కు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట పాతూరు వాస్తవ్యురాలైన తన తల్లి విజయ నిర్మల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయటం గురించి మాట్లాడారు. పట్టణ అధ్యక్షులు ఎండి.ఫారూఖ్ బాబు మాట్లాడుతూ మా హీరోకృష్ణ విగ్రహం తో పాటుగా ఆయన విజయ నిర్మల విగ్రహాలను ఏర్పాటు చేయుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నరేష్ ను కలిసిన వారిలో కృష్ణ సీనియర్ అభిమానులు పి.వెంకటరావు షేక్.నబీ బాజీ ,డి.నాగేశ్వరరావు,బి.మస్తాన్ రావు, యండి.అమీర్, యస్.థామస్,జి.కోటేశ్వరరావు, షేక్.సుభాని,మన్నేపల్లి శ్రీను, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

## మూవీ డేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::

నరసరావుపేట పట్టణంలోని అరండల్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన మూవీ డేట్ ప్రైవేట్ థియేటర్ ను ప్రారంభించిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణంలోని 25వ వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు పల్నాడు జిల్లా యువజన విభాగ సెక్రెటరీ చిన్న బాబు జన్మదిన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగ సెక్రెటరీ చిన్న బాబు మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి గా చేయాలని, మన నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 2029 ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత మన అందరికీ ఉందని తెలిపారు. జన్మదిన వేడుకల్లో పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, యూత్ పాల్గొన్నారు.

# ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలి రాష్ట్ర మంత్రి సవిత





**గుంటూరు నవంబర్ 30( లక్ష్యం న్యూస్)**

కరుమ,కరుబ వర్గీయులు శాసించే స్థాయికి ఎదిగినప్పుడే ఆశించిన లక్ష్యాలను సాధించవచ్చునని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. ఆదివారం పొన్నూరు రోడ్ లోని శ్రీ స్క్వేర్ కన్వెన్షన్ లో జరిగిన కరుమ,కరుబ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రముఖ విప్లవ కవయిత్రి విమలక్క, ఎమ్మెల్యే నసీర్ పలువురుకార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు తో పాటు పలువురు కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు హాజరయ్యారు. జిల్లా నూతన కార్యవర్గం చేత,మంత్రి సవిత ప్రమాణం స్వీకారం చేయించారు. జిల్లా కర్మ కార్యవర్గ అధ్యక్షులు మర్రి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగాఆరాధ్యకులదైవాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ఆరంభించారు .ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో కనుమ వర్గీయులంతా ఐక్యంగా ,కలిసికట్టుగా రాష్ట్ర కమిటీని నియమించుకొని తమ తమ సమస్యల పరిష్కారానికి ,సంక్షేమానికి ముందుకు సాగాలన్నారు. అలాగే కరుమ కరుబ వర్గయులంతా తమ బిడ్డలకు మంచి విద్యను అందిస్తే, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగి రాణిస్తారు అన్నారు. సంఘంలోని సేవా గుణం ఉన్న నేతలు,తోడ్పాటు అందించాలన్నారు. విద్య ద్వారానే మన భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ,ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగవచ్చునని మంత్రి సబితా వివరించారు. రాయలసీమ ,ఆంధ్ర ,ఉత్తరాంధ్రలోని కరుమ వర్గీయులంతా ఏకతాటిపై ముందుకు నడిచి, రాజ్యాధికార సాధనలో పయనించాలని పిలుపునిచ్చారు.కర్మ, కరుబ వర్గంలో జన్మించడం తన అదృష్టమని, సమాజంలోని తమ వర్గంతో పాటు బీసీలు, ఇతర పేదల ఉన్నతికి తన వంతు కృషి సాగిస్తానని మంత్రి సవిత వివరించారు. మర్రి సత్యనారాయణ ఆధ్వర్యంలోని నూతన కార్యవర్గాన్ని ఆమె అభినందించారు. సత్యనారాయణ ను సత్కరించారు. రాబోయే రోజులలో తెలుగు రాష్ట్రాల్లోని కనుమ ,కరుబ వర్గయుల అందరిని ఏకం చేసి, కులాన్నిపటిష్ట శక్తిగా రూపొందించేలా, కార్యాచరణతో ముందుకు సాగాలని సత్యనారాయణను కోరారు. అనంతరం సామాజికవేత్త, విప్లవ గాయని విమలక్క మాట్లాడారు. సమాజంలో తాడిత ,పీడిత వర్గాలకు విముక్తి కల్పించి సమాజంలో సమ సమాజ స్థాపనలో భాగస్వాములు అవ్వడంఅందరికీ ముఖ్యమన్నారు. తమ కరుమ కులానికే కాకుండా, అట్టడుగు స్థాయిలో ఉన్న అన్ని కులాలను, వర్గాలను ఒకరికొకరు అక్కున చేర్చుకొనిసమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అప్పుడే ఏ సమాజమైన ,శాంతి సామరస్యాలతో వెల్లి విరుస్తుందని విమలక్క వివరించారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడారు.కరుమ వర్గీయుల సమస్యల పరిష్కారానికి ,సంక్షేమానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. జిల్లా కార్యవర్గ కమిటీ అధ్యక్షులు మర్రి సత్యనారాయణ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లోని కరుమ వర్గీయులందరినీ ఏకం చేసి, ఆరు నెలల వ్యవధిలో రాజధాని పరిధిలోలక్ష మందితో కరుమ భేరి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా తమ కమిటీ పయనిస్తుందని ,అన్ని రంగాల్లో సమాన హక్కులు, వాటా కోసం పనిచేస్తుందని ఆయన వివరించారు.మర్రి సత్యనారాయణ ఆధ్వర్యంలోని నూతన కార్యవర్గాన్నిమంత్రి సవితఅభినందించారు. అంతకుముందు నగరంలో కరుమ గర్జనను అటహాసంగనిర్వహించారు. అనంతరం పల్నాడు తో పాటు బాపట్ల మరో ఆరు జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులను మంత్రి సవితకు సత్యనారాయణ పరిచయం చేశారు. వార్షిక క్యాలెండర్ను మంత్రి సవిత విడుదల చేశారు

# ఎఫ్ ఎల్ ఎన్ సర్వే 5వ తేదీ లోపు పూర్తి చేయాలి:

## -డీఈఓ పురుషోత్తం వెల్లడి



**బాపట్ల రూరల్ నవంబర్ 30(లక్ష్యం న్యూస్):**

బాపట్ల జిల్లా లో ఈనెల 5వతేది లోపు ఎఫ్. ఎల్. ఎన్. (పౌండేషనల్ లిటరసి అండ్ న్యూమరసి )అస్సెస్మెంట్ ఆన్ లైన్ సర్వే పూర్తి గావించాలని బాపట్ల జిల్లా విద్యాశాఖాదికారి ఎస్. పురుషోత్తం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే నెల 5 వ తేది మెగా పేరెంట్స్ సమావేశం జరిగే నాటికీ ఈకార్యక్రమం ముగించాలని పేర్కొన్నారు.ఇందు కోసమై అదనంగా సిబ్బంది ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒకటోవ తరగతి నుండి 5 వ తరగతి విద్యార్థుల వరకు జరిగే ఈ బృహత్తర ఈ అసెస్మెంట్ కార్యక్రమం లో డైట్ కళాశాల ల విద్యార్థులు, సి. ఆర్. ఎం. టి. లు వంటి థర్డ్ పార్టీ వారితో ఈ అసెస్మెంట్ నిర్వహించడం జరుగుతుందని వివరించడం జరిగింది. బాపట్ల జిల్లాలోని 1234 పాఠశాల్లోని 35,710 మంది విద్యార్థుల విద్యా సామర్థ్యలు ఎలా ఉన్నాయో దీని ద్వారా తెలుసు కోవడం జరుగుతుంద ని పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ సమావేశం రోజున తమ పిల్లల విద్యా ప్రణామాలు వారి తల్లి దండ్రుల కు తెలియ జేయాలనీ సూచించారు. జిల్లాలో ని డిప్యూటీ విద్యాశాఖదికారులు, మండల విద్యా శాఖాది కారులు, సమగ్ర శిక్ష అధికారులు ఈ ఆన్ లైన్ అస్సెస్మెంట్ ను పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.త ద్వారా వచ్చిన విద్యార్థుల నిర్దుష్ట విద్యా ప్రమాణాల ఫలి తాలను బహిర్గతం చేయడం జరుగుతుందనితెలిపారు. ఇందులో భాగంగా శనివారం బాపట్ల పట్టణ%శీ% లోని మునిసిపల్ హైస్కూల్, డి. కె. పాలెం పాఠశాలలలో జరుగుతున్న ఈ ఎఫ్. ఎల్. ఎన్.ఆన్లైన్ కార్యక్రమంలను ఆయన పర్యవేక్షణ చేసారు. డి.ఈ. ఓ వెంట సమగ్ర శిక్ష బాపట్ల ఎ.ఏం. ఓ డాక్టర్. బి. మోజెస్, తదితరులు ఉన్నారు,...

# 2వ రోజు రెట్టింపు ఉత్సాహంతో పల్నాడు బాలోత్సవం జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలు





**ఔరా,అనిపించిన పల్నాడు బాలోత్సవం 3వ పిల్లల పండుగ దేశభక్తి,జానపద గీతాల పాటలు, కోలాటంతో కదం తొక్కిన చిన్నారులు**

**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

ఎస్ఎస్ఎన్ కళాశాలలో శనివారం ప్రారంభం అయిన పల్నాడు బాలోత్సవం జిల్లా స్థాయి 3 వ పిల్లల పండుగ సాంస్కృతిక కార్యక్రమాలు 2 వ రోజు రెట్టించిన ఉత్సాహంతో కొనసాగాయి చిన్నారులు కోల్పోతున్న సృజనాత్మకత, నైపుణ్యాలు, అంతరించి పోతున్న దేశ సంస్కృతి సంప్రదాయాలు, అభ్యుదయ భావాలు రేకెత్తించేందుకు వేలాది మంది చిన్నారులను ఒక చోటకు చేర్చి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తున్న పల్నాడు బాలోత్సవం కమిటీ సభ్యులకు పట్టణ ప్రముఖులు కొనియాడుతున్నారు. ఆయా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులు జానపద వేషధారణలతో మైమరిపించారు.బాలల ప్రపంచం నరసరావుపేట లోనే ఉందా అనిపించేలా అధిక సంఖ్యలో ఉరిమే ఉత్సాహంతో ఆకాశమే హద్దుగా ఆయా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం మొత్తం ఎటు చూసినా బాలల కేరింతలు,చిన్నారుల నవ్వులే కనిపించాయి. ఆదివారం కావడంతో చిన్నారులతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో ఎస్.ఎస్.ఎన్ కళాశాల ప్రాంగణం కితకితలాడింది. బాలోత్సవం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రదర్శనకు వచ్చిన చిన్నారులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఉదయం



అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిధులుగా హాజరైన ఎంఏఎం కళాశాలల చైర్మన్ మేధరమెట్ల రామశేషగిరిరావు, ఎస్.ఎస్.ఎన్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, లిఖిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ రామినేని వినోద్ కుమార్ రెడ్డి తదితరులు హాజరై చిన్నారుల ప్రదర్శనలు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. వేలాది మంది విద్యార్థులను ఒక చోటకు చేర్చి ఏర్పాటు చేసిన వేధికలపై చిన్నారులతో ప్రదర్శనలు అబ్బుర పరుస్తున్నాయని కొనియాడారు. 2 రోజుల పాటు జిల్లా స్థాయిలో నిర్వహించిన పిల్లల పండుగ సాంస్కృతిక కార్యక్రమాలలో 13 వేల మందికి పైగా చిన్నారులు పాల్గొని కోలాటం, లఘు నాటికలు, జానపద నృత్యం-గ్రూపు, పాటలు,స్పెల్ బి, ప్రాజెక్ట్ పని, రంగ వల్లులు, బుర్రకథ, కథ చెప్పడం, తెలుగు పద్యాలు/అభినయ గేయాలు,దేశ భక్తి గేయాలు, రైమ్స్, విచిత్ర వేషధారణ, మెమొరీ టెస్ట్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, వక్తృత్వం, మ్యాథ్స్ క్విజ్,మట్టితో బొమ్మలు వంటి తదితర పోటీలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శాస్త్రీయ నృత్య భంగిమలతో ఔరా అనిపించారు. నాటికలు,పాటలు, పద్యాలు ఏక పాత్రాభినయాలలో పెద్దలకు సైతం పోటీ వచ్చేలా ప్రతిభ కనబరిచారు. మునుపెన్నడూ లేని రీతిలో వారిలోని ప్రతిభను చాటి చెప్పారు.

# 32 సంవత్సరాల తర్వాత మరిచిపోని స్నేహబంధం

**- కెవిఆర్ కళాశాల 1990–93 బి. ఏ బ్యాచ్**
**- 32 సంవత్సరాల తర్వాత మళ్లీ ఈరోజు**



**నందిగామ నవంబర్ 30 లక్ష్యం న్యూస్**

32 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను కెవిఆర్ కళాశాలలో చదువుకున్న (బి ఏ 1993 బ్యాచ్) గుర్తు చేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి పూల మాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.

కొన్ని సంవత్సరాల కిందట చదువుకొని వివిధ ప్రాంతాలలో వెళ్ళిన వారు, ఒకచోట చేరి తమ జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్న వైనంలో పూర్వ విద్యార్థులుగా గురువులను కలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు, గురువులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నందిగామ పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో లో (1990–93) సంవత్సరంలో చదువుకున్న బి ఎ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళన సభను ఆదివారం ఉదయం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ మా వద్ద విద్యను అభ్యసించి వివిధ హోదాలలో, వ్యాపార సంస్థలలో ఉంటూ ఒక అమూల్యమైన రోజుగా ఈ అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం అనేది మా జీవితంలో మరిచిపోని రోజు అని వారు తెలిపారు. తదుపరి పాత రోజుల్లో విద్యార్థులతో ఉన్న తీరును వారు గుర్తు తెచ్చుకొని, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము నేర్చుకున్న ఈ పాఠశాల మాకు ఒక మంచి మార్గదర్శకం అయిందని, మా గురువులు యొక్క విద్య ద్వారా, ఆశీస్సుల ద్వారా మా జీవితాన్ని సుఖవంతంగా ఉండేటట్లు జరగడం మా పూర్వజన్మ సుకృతం అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆ కాలంలో గురువుల వద్ద విద్యార్థులు చేసిన తీపి గుర్తులను వారు గుర్తు తెచ్చుకొని తమ ఆనందాన్ని ఈ కె.వి.ఆర్ కళాశాల వేదిక ద్వారా అందరికీ అందించిన వైనం విశేషంగా ఆకట్టుకుంది అని తెలిపారు. 32 సంవత్సరాల తర్వాత ఒకే వేదిక దగ్గర ఇప్పుడు కలవటం ఒకరినొకరు మాట్లాడుకోవడం కుటుంబం పిల్లలు ఎలా ఉన్నారని పలకరించుకొని ఇప్పటివరకు సాగిన జీవితాన్ని నెమరు వేసుకుంటూ అన్ని గుర్తుకు తెచ్చుకుంటూ బాధలు కష్టాలు ఆనందం పంచుకోవడంలో మాకెంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. పూర్వ విద్యార్థులుగా మమ్ములను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది విద్యార్థులకు పైగా పూర్వ విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఆనంద్, రామారావు మాట్లాడుతూ మరోసారి కుటుంబాలతో కల్సి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

# కేంద్రీయ విద్యాలయాన్ని రొంపిచర్ల నుండి తరలిస్తామంటే చూస్తూ ఊరుకోము

## బూదాల బాబురావు బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు






**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం కేంద్రానికి మంజూరు అయినా కేంద్రీయ విద్యాలయాన్ని రాజకీయ కారణాలతో నరసరావుపేట మండలానికి తరలించాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని రొంపిచర్ల మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం బహుజన సమాజ్ పార్టీ అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు బూదాల బాబురావు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాన్ని రొంపిచర్ల నుంచి తరలించడం చాలా దారుణమైన విషయమని నరసరావుపేటలో వందలాది కాలేజీలు హాస్టల్లో అందుబాటులో ఉన్నాయి కానీ రొంపిచర్ల మండలం కక్షలో కార్పన్యాలతో తన ఫ్యాక్షన్ రాజకీయాలతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ఈ ప్రయత్నాలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బాబు రా హెచ్చరించారు ఈ మండలంలో నియోజకవర్గాన్ని జిల్లా అని రాష్ట్రాన్ని కూడా శాసించే నాయకులు ఉన్నారని ఈ నాయకులంతా కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నరసరావుపేటకు తరలిస్తుంటే చూస్తూ ఊరుకున్నారంటే ఇక్కడున్న అధికార పార్టీ నాయకులు చేతగానితనం అనుకోవాల్సి వస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ రొంపిచర్ల కేటాయించిన కేంద్ర విద్యాలయాన్ని రొంపిచర్ల అనే కొనసాగించి దానికి వెంటనే నిధులు విడుదల చేసి పనులు మొదలు పెట్టాలని లేని పక్షంలో అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని బాబురావు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగుల శ్రీను, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోద జాన్ పాల్, సిపిఐ, సిపిఎం, ఏ టి యు సి, అన్ని ప్రజా సంఘాలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో మూవీ డేట్ ప్రైవేట్ థియేటర్

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు**





నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::
నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం పట్టణంలోని ఎల్ ఐ సి ఆఫీస్ రోడ్డు వద్ద మూవీ డేట్ ప్రైవేట్ థియేటర్‌ను నూతనంగా ప్రారంభించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ థియేటర్‌ల పెరుగుదలతో సినిమా ప్రేక్షకులకు ఇంటి సమీపంలోనే ఆధునిక సౌకర్యాలతో కూడిన స్క్రీనింగ్ అందుబాటులోకి వస్తున్నాయి. 'మూవీ డేట్' థియేటర్ డిజిటల్ స్క్రీన్, కంఫర్టబుల్ సీటింగ్‌లు, సౌండ్ సిస్టమ్‌లతో సిద్ధమైందన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో యువత అభివృద్ధికి,స్థానిక వ్యాపారాల ప్రోత్సాహానికి ఇలాంటి కొత్త ప్రాజెక్టులు కీలకం. 'మూవీ డేట్' థియేటర్ ద్వారా మా ప్రాంతంలోని ప్రజలు తమ సొంత ప్రదేశంలోనే ప్రతిష్ఠాత్మక వినోదాన్ని పొందగలరు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో మా నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు.

## అనాసాగరం గ్రామం పడవ సచివాలయం

# మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పర్యటన





**నందిగామ పట్టణం నవంబర్30 లక్ష్యం న్యూస్**

ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ పట్టణంలోని అనాసాగరం గ్రామం 10 సచివాలయం నందు నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికులు రోడ్లు మరియు డ్రైనేజ్ సమస్యను చైర్పర్సన్ కి వివరించగా ఆ సమస్యను గౌరవ శాసనసభ్యురాలు దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పోతురాజు దిబ్బ వద్ద రైతులతో కలసి పాలు పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. రైతులు దుస్సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తంబళ్లపల్లి రమాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరు రాము , నీటి సంఘం అధ్యక్షులు చలమాల కృష్ణ , కౌన్సిలర్ పాటి వెంకట కృష్ణ , దుగ్గి దేవి గోపి కూటమినేతలు పాల్గొన్నారు.



## ధాన్యం సేకరణ పై జాయింట్ కలెక్టర్ సమీక్ష

తెనాలి, నవంబర్ 30 (లక్ష్యం, డెల్టా బ్యూరో)వేమూరు మండలంలోని జంపని గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి ఆదివారం సందర్శించి, సమీక్షించారు. ఈ సందర్భంగా జె.సి. భావన మాట్లాడుతూ వేమూరు లోని రైస్ మిల్లులు టార్గెట్ అయినందువలన జంపనీ రైతులను అమర్తలూరు మండలంలోని రైస్ మిల్లులకు ట్యాగ్ చేస్తామన్నారు, రైతులందరూ తమ ఇష్ట ప్రకారం కొనుగోలు ట్రక్ సీటు జనరేట్ చేయాలంటే అమర్తలూరు మండలంలో కొనుగోళ్లను వినియోగించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.సుశీల,ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి,ఆర్ ఐ, వి ఎ. ఎ.లు,రైతులు పాల్గొన్నారు.

# గార్డ్స్ సొసైటీ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమం




**చిలకలూరిపేట నవంబర్ 30లక్ష్యం న్యూస్**

పట్టణంలోని వెనకబడిన తరగతుల బాలుర హాస్టల్ లో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు 110వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు పాల్గొని గురజాడ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. కొన్ని గురజాడ గేయాలు పాడి వినిపించారు. అనంతరం విద్యార్థులకు కథల పుస్తకాలు ఉచితంగా అందజేసి, వారిచే చదివించి పఠనాసక్తి కలిగించారు. తొలుత గురజాడ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రచురణల విభాగం కన్వీనర్ డా. దార్ల బుజ్జిబాబు, హాస్టల్ వార్డన్ కృపవతి, రవికిరణ్ తదితరులున్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు



**చిలకలూరిపేట నవంబర్ 30లక్ష్యం న్యూస్**

ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహిస్తు న్న "మన్ కీ బాత్" కార్యక్రమం ను నియోజకవర్గ కన్వీనర్ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణమాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివ కోటిరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొని వీక్షించారు.

# పిన్నెల్లి సోదరులకు ఉరి శిక్ష విధించాలి


**–మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్**
**–రౌడీ రాజ్యానికి కాసు మహేష్ రెడ్డి వత్తాసు సిగ్గు చేటు**



**విజయపురిసౌత్ : 30 నవంబర్ (లక్ష్యం న్యూస్)**

వైసిపి ప్రభుత్వ హయాంలో మాచర్ల లో పిన్నెల్లి సోదరులు సృష్టించిన మారణహోమానికి వారికి ఉరి శిక్షే సరైనదని మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు.మాచర్ల మండలం విజయపురిసౌత్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.వైసిపి ప్రభుత్వం లో సృష్టించిన అరాచకాలకు సుప్రీంకోర్టు పిన్నెల్లి సోదరులకు తగిన బుద్ధి చెప్పిందన్నారు.పిన్నెల్లి బ్రదర్స్ కు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వత్తాసు పలకడం సిగ్గు చేటన్నారు.మాచర్ల లో వైసీపీ రౌడీ రాజ్యాన్ని ప్రజలు ఓటు తో కూల్చారన్నారు.అరాచక శక్తులను కాసుమహేష్ రెడ్డి వెనకేసుకురావడం దుర్మార్గం అన్నారు.కాసు మహేష్ రెడ్డి మీ తాత వెంగల్ రెడ్డి పల్నాడు లో సృష్టించిన అరాచకాన్ని మరచిపోయావా అని ప్రశ్నించారు.మాచర్ల లో కేంద్రప్రభుత్వం వేసిన హైవే రోడ్డులను పిన్నెల్లి నిర్మించారని చెప్పడం సిగ్గుచేటన్నారు.ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాచర్ల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని,బ్రహ్మారెడ్డి క్షమాభిక్ష తోనే మాచర్ల లో వైసీపీ కార్యకర్తలు ప్రశాంతంగా బతుకుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,జనసేన అధ్యక్షుడు రాహుల్,ఆడెపు కోటయ్య,మత్యకారులు సంఘం అధ్యక్షుడు అప్పలరాజు, జనసేన ఉపాధ్యాయులు పండు,కట్టరాజు,రాంచంద్, మస్తాన్,బాషా,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆన్లైన్ సౌకర్యం



**పెదకాకాని, నవంబర్ 30. లక్ష్యం న్యూస్:**

శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేయు భక్తుల దేవస్థానము నందు వసతి గదులు, దర్శనములు, రాహు కేతు పూజలు, స్వామి వారి అభిషేకములు, చండీ రుద్ర హోమ పూజలు ఇతర సేవలు అన్నియు బుకింగులు అదే విధముగా ప్రసాదముల టోకెన్ల విక్రయములు ఆన్ లైన్ (%శీఅశ్రీఱఅవ%) ద్వారా అందుబాటులోఉంచుట జరిగినది. ఆ విధముగా ఆన్ లైన్ ద్వారా వివిధ సేవలు, దర్శనములు టికెట్స్ బుక్ చేసుకొని మరియు ప్రసాదము టోకెన్లు పొందిన భక్తులను ఆలయము వద్ద సాధారణ క్యూలైన్ల లో ఎక్కువ సమయము వేచి ఉండే అవసరము లేకుండ త్వరితగతిన దర్శనము మరియు ప్రసాదములు పొందుటకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడమైనది. భక్తులు వివిధ సేవల కొరకు https://www.aptemples.org అను వెబ్ సైట్ ద్వారా మరియు మనమిత్ర whatsapp నెంబర్ 95523 00009 ద్వారా క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, గూగుల్ పే, ఫోన్ పే, పేటియం, Bhim UPI మరియు నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించి టిక్కెట్స్ పొందగలరు. కావున భక్తులు అందరు సదరు ఆన్ లైన్ సదుపాయములను సద్వినియోగం చేసుకొనవలసినదిగా ఆలయ ఉప కమిషనర్ లీలాకుమార్ తెలిపారు.

## వీధి కుక్కలపై దృష్టి సారించిన మున్సిపల్ అధికారులు




తెనాలి నవంబర్ 30 (లక్ష్యం న్యూస్,డెల్టా బ్యూరో) తెనాలిలో విచ్చలవిడిగా సంచరిస్తూ పౌరులను కాటు వేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్న వీధి కుక్కలపై శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు దుమారం రేపారు. దీంతో ఆదివారం మున్సిపల్ అధికారులు, వీధి కుక్కల పట్టివేతకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యచరణతో పట్టణ వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు



**చిలకలూరిపేట నవంబర్ 30లక్ష్యం న్యూస్**

పట్టణలోని 52 ఎకరాల టిట్కో గృహాల సముదాయం లో గల పార్కు లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఫాని కూటమీ నాయకులు పాల్గొన్నారు కూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ గవర్నమెంట్ లో ప్రధానమంత్రి యావత్ భారతదేశానికి పిలుపునిచ్చారు. యుద్ధ ప్రాతిపదిక పాఠశాలలు ఆసుపత్రులు పార్కులు బస్ స్టేషన్లు చెరువులు కుంటలు పరిశుభ్రంగా ఉంచడానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు 2014 అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశాయి. స్వచ్ఛభారత్ సాధించుకుందాం అభివృద్ధి బాట పడదాం బాపూజీ కలలను నిజం చేద్దాం అని జాతికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని బిజెపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ తోట రాజా రమేష్,జనసేన పట్టణ అధ్యక్షులు మునీర్ హసన్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సింగరేసు పోలయ్య బిజెపి మైనారిటీ మోర్చా షేక్ సుభాని, మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులిగుజ్జు మహేష్, కూటమి నాయకులు కార్యకర్తలు టిట్కో గృహ యజమానులు తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట నవంబర్ 30లక్ష్యం న్యూస్**

పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర – జ్యోతిర్మయి కుమార్తె నిశ్చితార్థ వేడుక పొన్నూరు పట్టణంలోని, పరందయ్య కన్వెన్షన్ సెంటర్ నందు జరుగుచుండగా, ఆ వేడుకకు మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, ఆ నూతన జంట వైదీప్తి – కెవిన్ రామ్ ను ఆశీర్వాదించి, వారికి శుభాకాంక్షలుతెలియచేశారు.చిలకలూరిపేట పట్టణంలోని, నన్నపనేని కన్వెన్షన్ నందు జరుగుచున్న ప్రముఖ వ్యాపారావేత్త కాసా రామశ్రీను కుమార్తె రిసెప్షన్ వేడుకకు మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, ఆ నూతన వధూవరులు భార్గవి – రాకేష్ కోమల్ ను ఆశీర్వాదించి, వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## డిసెంబర్ 1న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ..



– ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

నవంబర్ 30 లక్ష్యం న్యూస్ డిసెంబర్ 1వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను %వీవవనిశీయిఎ.ఖజూ.న్రశీఱ.ఱఅ% వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారుడీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా తెలిపారు

## యజ్ఞ హాస్పిటల్ 27వ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..




**బాపట్ల రూరల్ నవంబర్ 30( లక్ష్యం న్యూస్)**

యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రోజున నిర్వహించిన 27వ ఉచిత మెగా వైద్య శిబిరంకు ప్రజల నుంచి విశేష స్పందన లభించినట్లు యజ్ఞహాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వైద్య శిబిరం పిన్ని పోయినవారపాలెం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజల కోసం ఏర్పాటు చేయగా, 300 మందికి పైగా రోగులు హాజరై వివిధ విభాగాలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ శిబిరంలో పాల్గొన్న రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు తెలిపారునిర్వహించి, వైద్యుల సూచన మేరకు ఉచిత మందులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వంలోని ఆరోగ్య భీమా పథకాల వివరాలను కూడా తెలియజేశామని చెప్పారు.ఈ వైద్య శిబిరంలో డా. యజ్ఞ శ్రీకాంత్ ,డా. మాధవి బెల్లంకొండ,డా. టి. శ్రీనివాస కుమార్ వైద్య సేవలు అందించి ప్రజలకు చికిత్సలు చేశారని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తామని యజ్ఞ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.

## తూనికలు కొలతల శాఖ అధికారి మటన్ చికెన్ షాపులో తనిఖీలు



**నందిగామ నవంబర్ 30 లక్ష్యం న్యూస్**

లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తూనిక యంత్రాలను తనిఖీ నిర్వహించారు.నందిగామ పట్టణంలో పలు మటన్ చికెన్ షాపుల తూనికల కాటా రాళ్ళు,ఎలక్ట్రానిక్ కాటా కిలో మోడ్ లో ఉందో లేదో చెక్ చేశారు.తూనికలు, కొలతలలో తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకొంటామని తూనికలు, కొలతల శాఖా ఇన్స్పెక్టర్ వాసుదేవరావు హెచ్చరించారు.నందిగామలో ఆదివారం మటన్ చికెన్ పలు దుకాణాలలో తనిఖీ చేశారు. ప్రతి దుకాణదారుడు విధిగా వారి పరికరాలను నిర్ణీత సమయంలో తూనికలు, కొలతల శాఖ వద్ద సమర్పించి, సదరు పరికరాలు నిర్ణీత ప్రమాణములకు అనుగుణంగా సరి చేయించుకొని ముద్రలు వేయించుకోవాలని సూచించారు.అనంతరం మెట్రో ఉదయం విలేకర్ నందిగామలో తూనికల కొలతల శాఖకు ఎంతో కాలం నుండి తాళం వేసి ఉంటుందని ఎందుకని అడగగా నందిగామ కు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నానని విజయవాడ కార్యాలయం నుండి పని చేస్తున్నానని, నందిగామ డివిజన్ 7 మండలాలే కాక మరో 7 మండలాలు పరిధిలో అధికారిగా ఉన్నానని తెలిపారు.

## ధైర్యంగా బైకులు దొంగతనం చేస్తున్న దొంగలు





**యడ్లపాడు నవంబర్ 30 లక్ష్యం న్యూస్**

ఎడ్లపాడు గ్రామంలో దొంగలు ఈ మధ్యకాలంలో బైకులు, ఆటోలు, ట్రాక్టర్ల బ్యాటరీలు, ఇండ్లలో చోరీలు, ధైర్యంగా, చాలా సులభంగా, దొంగతనం చేస్తూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. ఇలా వరుస దొంగతనాలు చేయటానికి ఎలా సాహసిస్తున్నారో తెలియక గ్రామ ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. పోపూరి సాంబశివరావు ఇంట్లో గడ్డపార గొడ్డలితో తలుపులు బద్దలు కొట్టి బీరువాలు విరగగొట్టి, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి బంగారం, వెండి నగలు,ఆభరణాలు, డాక్యుమెంట్లు ఎత్తుకెళ్లారు. ఆ ఘటన మరవక ముందే అదే ఇంటికి దగ్గరలో ఉన్న పోపూరి రవి కుమార్, కల్లూరి శ్రీరాములకు చెందిన బైకులు ఇంటి ముందు తాళం వేసినవి వేసినట్లుగానే మాయమైపోయాయి. కొత్తగా 29వ తేదీ శనివారం రాత్రి పోపూరి నాగచౌదరి కి చెందిన ఏపీ 07 సి.కె 2900 నెంబరు గల రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్టు బండిని దొంగిలించారు. ఈ దొంగతనాన్ని సీసీ కెమెరాలు ద్వారా గుర్తించటానికి ప్రయత్నం చేయగా తెల్ల స్కూటీపై వచ్చిన ఇద్దరు ఒకరు తెల్ల షర్టు స్కై బ్లూ ప్యాంటు, మరొకరు బ్లాకు షర్టు బ్లూ ప్యాంటు ధరించి రాత్రి గం 1:45 నిమిషాలకు,గం1:55 నిమిషాలకు రెండుసార్లు బైకు ఉన్న ఇంటి వద్ద రెండు మూడుసార్లు రెక్కీ నిర్వహించిగం2:09 నిమిషాలకు ఇద్దరూ కలిసి వచ్చి ఇంటి ముందు హ్యాండిల్ లాక్ వేసిన బుల్లెట్ బండి పిన్ విరగకొట్టి నలుపు రంగు షర్టు వేసుకున్న వ్యక్తి బండిని తోసుకుని పోతూ ఉండగా అప్పటికే వెనుక వేచి ఉండి స్కూటీపై వచ్చిన తెలుపు రంగు షర్టు ధరించిన వ్యక్తి కాలితో బుల్లెట్టు బండిని తోసుకుంటూ మెయిన్ బజార్ల గుండా రచ్చబండ సెంటర్ కు చేరి అక్కడి నుండి ఎన్ హెచ్ 16 సర్వీస్ రోడ్డు చిలకలూరిపేట వైపుకి 2:12 నిమిషాల13 సెకండ్లకు చేరుకున్నారు. ఈ విజువల్స్ అన్ని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమై ఉన్నాయి.ఇంత ధైర్యంగా వారు దొంగిలించారంటే వారికి ఎవరు సహాయం చేస్తున్నారో అర్థం కావడం లేదు. చాలా చోట్ల సీసీ కెమెరాలు విజువల్స్ లభించటంతో పోలీసులు దొంగలను చాలా సులభంగా పట్టుకోవటానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. అదే రోజు సాయంత్రం నుండి దొంగలు ఏ వీధి వెంట వచ్చారు అని సీసీ కెమెరాలు ద్వారా ప్రయత్నం చేస్తే దొంగలు దొరుకుతారన్నది గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.అదే జరిగితే వారి నుండి చాలా కేసులకు పరిష్కారాలు లభిస్తాయని ఆశ పడుతున్నారు. ఇన్ని ఆధారాలు ఉన్న ఈ తరుణంలో కూడా దొంగలు దొరకకపోతే ఏం జరుగుతుందోనని ఊహించుకొని భయపడుతున్నారు.

## నరసరావుపేట పట్టణంలోని 24వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

### ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి




**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణంలోని 24వ వార్డు మెడికల్ కాలేజీ ల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించిన వైఎస్ఆర్సిపి నాయకులు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ ఇద్దరు ఈ రాష్ట్రాన్ని ప్రైవేటు సంస్థలకు అమ్ముకుంటున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సృష్టించిన సంపదను కూటమి ప్రభుత్వం అమ్ముకుంటుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణను దిగ్విజయంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు 24 వ వార్డు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### మంజుల ఆంజనేయులు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి

## రూ. 1.49 లక్షల చెక్ అందజేత



– కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



**నరసరావుపేట రొంపిచర్ల మండలం నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)**

నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మంజుల ఆంజనేయులు అనారోగ్యంతో మరణించిన సందర్భంగా వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 1,49,000 విలువైన చెక్‌ను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంజుల ఆంజనేయుల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని నష్టమని, పార్టీలో అందరి ప్రియమైన నాయకుడని తెలిపారు. ఆయన మరణ సమయంలోనే ఎల్ఓసి కింద కుటుంబానికి రూ. 8.50 లక్షలు అందించామని, ప్రస్తుతం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 1,49,000 చెక్‌ను అందించడంతో కలిపి మొత్తం రూ. 9,99,000 అందించబడ్డాయని వివరించారు. ఇకపై కూడా మంజుల ఆంజనేయుల కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ముఖ్యంగా కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సహాయం అందించబడిందని, పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు ఎలాంటి కష్టం రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలం నాయకులు, పార్టీ కార్యకర్తలు భాగస్వాములుగా పాల్గొన్నారు.

## కేర్ ఐఐటి స్కూల్లో నవోదయ పరీక్షల ప్రతిభావంతులకు బహుమతులు





**విద్యార్థులకు బహుమతులు అందించిన నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు**

**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

నవోదయ పరీక్షల ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు కేర్ ఐఐటీ స్కూల్‌లో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి నవోదయ పరీక్షల బహుమతి వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయం సాధించిన చిన్నారులకు బహుమతులను శాసనసభ్యులు అందజేశారు. నవోదయ పరీక్షలలో తమ అసాధారణ ప్రదర్శన ద్వారా అగ్రస్థానాలను సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువులో శ్రేష్ఠత సాధించడానికి కష్టపడటం, స్వచ్ఛమైన పోటీ ద్వారా తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ రకమైన పోటీ పరీక్షలు విద్యార్థులలో పోటీతత్వాన్ని, ఉత్తమ ప్రదర్శనకు ఆకాంక్షను పెంచుతాయని, ఇది వారి భవిష్యత్తును రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. కేర్ ఐఐటీ స్కూల్‌లో నిర్వహించిన ఈ బహుమతి వితరణ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో చదువుపై ఉత్సాహం మరింత పెరిగే అవకాశం ఉందని, ఇటువంటి కార్యక్రమాలు విద్యా రంగంలో సానుకూల ప్రభావాన్ని చూపుతాయని శాసనసభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్కూల్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విజయం సాధించిన చిన్నారులకు అందరూ అభినందాలు తెలిపారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

సోమవారం 1-12-2025

# పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

**– రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్**

**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 30 (లక్ష్యం న్యూస్ )**

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోరకు ప్రాణత్యాగం చేసిన కీర్తి శేషులు పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనం కోసం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రాజధాని ప్రాంతంలో 6.58 ఎకరాలు కేటాయించిందని, విగ్రహ నిర్మాణానికి ప్రతి ఆర్యవైశ్యుడు తోడ్పాడాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ కోరారు. ఆదివారం స్థానిక శ్రీ కోదండరామ దేవాలయంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రాకేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ పొట్టి శ్రీరాములు విగ్రహం 58 అడుగులు ఎత్తు 17 అడుగులు వెడల్పుతో, 11,832 ఘనపు అంగుళాలు ఉంటుందని తెలిపారు. "అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్" కు ఇచ్చే ప్రతి రూపాయి ఆర్యవైశ్యుల వైద్య, విద్య తదితర అవసరాలకు ఉపయోగిస్తామన్న వారికికి టాక్స్ మినహింపు ఉంటుందని తెలిపారు. ఐకమత్యంగా వుండాలని, ఏమైనా వ్యాపార, వ్యక్తిగత సమస్యలు నాయకుల దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా మార్చి 16 న విగ్రహ ఆవిష్కరణ ఉంటుందన్నారు. అలాగే ఆయన పుట్టిన రోజు మార్చి 16, అలానే ఆయన ఆత్మార్పరణ దినం డిసెంబరు 15 ను ప్రభుత్వం ప్రభుత్వ కార్యక్రమాలుగా జీవో ఇచ్చినందుకు ప్రత్యేక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. వాసవి అమ్మవారి జన్మస్థలమైన పెనుగొండను 'వాసవి పెనుగొండ'గా పేరు మార్పు ప్రకటించబోతున్నదని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు కంభంపాటి అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఆర్య వైశ్యసంఘ అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు కూనీశెట్టి వెంకటేశ్వర్లు, పోలూరి



నరసింహారావు, ఆర్య వైశ్య సంఘ నాయకులు సూరె ఎలమంద, కంభంపాటీ చంటి, భవనాసి వెంకటేశ్వర్లు, రమేష్, కొత్త మాసు వెంకట బ్రహ్మ రావు, రంగా సత్యనారాయణ, మహిళ నాయకురాలు లక్ష్మీ ప్రమీల, మేడావెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ రాకేష్, అత్తులూరి సుబ్బారావును ఘనంగా సన్మానించి మెమెంటోలు బకరించారు.

# పమిడిపాడులో ఉచిత మెడికల్ క్యాంపు

– 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ

–సందర్శించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట నవంబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట మండలం పమిడిపాడు సెయింట్ జాన్స్ హై స్కూల్ వద్ద ఆదివారం కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ క్యాంపు ని సందర్శించారు. ఈ క్యాంప్ నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు నిర్వహణలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్ నుంచి 20 మంది వైద్యులు పాల్గొన్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలు, చికిత్సలు ఈ సందర్భంగా నిర్వహించబడ్డాయి. దాదాపు 200 మంది ప్రజలు ఈ క్యాంపులో వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో



నరసరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సయ్యద్ జిలాని తదితరులు పాల్గొన్నారు. నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య క్యాంపులు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు చాలా ఉపయోగకరంగా



ఉంటాయని, వైద్య సేవలను ప్రజలకు సౌకర్యవంతంగా అందించడం అతి ముఖ్యమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు తమ ఆరోగ్య సమస్యలను త్వరగా గుర్తించుకోవడానికి, చికిత్స తీసుకోవడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

గుంటూరు నవంబర్ 30 (లక్ష్యం న్యూస్ ) భారతదేశంలో ఆర్థిక సంస్కరణ తర్వాత ఉన్నత విద్యారంగంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయనియు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి కళాధర్ అన్నారు ఆదివారం బ్రాడీపేట ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యారంగం పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ జరుగుతుందిఅన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఉన్నాయినీ, యూనివర్సిటీలో గత 15 ఏళ్ల గారి రిక్రూట్మెంట్ లేకపోవడం తో అకాడమిక్ క్షీణత ప్రారంభమైనగన్నారు. .ప్రొఫెసర్లు ,అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు ప్రస్తుతం నాలుగు వేల పైగా ఖాళీలు ఉన్నాయినీ, కొన్నిచోట్ల కాంట్రాక్ట్ గెస్ట్ ఫ్యాకల్టీ పద్ధతిలో అధ్యాపకులు పనిచేస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయాల నిర్వహణ లోపభూయిష్టంగా ఉన్నగని. వైస్ ఛాన్సలర్ , ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ నియామకం పూర్తి రాజకీయ కోణంలో నే జరుగుతూ అకాడమిక్ నిపుణతకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీల పేరుతో గీతం, కోనేరు లక్ష్మయ్య ,విజ్ఞాన్, వీట్, ఎస్ఆర్ఎం , అమృత, మోహన్ బాబు,అపోలో మొదలైన ప్రైవేట్ డీమ్డ్ యూనివర్సిటీలు పనిచేస్తున్నా, యూనివర్సిటీలలో టెక్నాలజీ కోర్సులు మాత్రమే ఉంటాయని, రిజర్వేషన్లు ఉండవన్నారు. ఈ నేపథ్యంలో ఆయా సమస్యలు పరిష్కరించాలని వ్యవస్థలను ప్రక్షాళన చేయాలని కళాధర్ డిమాండ్ చేశారు ఉపేక్షిస్తే ఆందోళన తద్యమని ఆయన




హెచ్చరించారు.

## బాలోత్సవం పోటీల్లో ప్రతిభ చాటిన నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు



**యడ్లపాడు నవంబర్ 30 లక్ష్యం న్యూస్**

బాలోత్సవం పోటీల్లో యడ్లపాడు విద్యార్థులు సత్తాచాటారు. ఏకంగా ఏడు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రశంస బహుమతులు అందుకున్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో శని, ఆది వారాలు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి బాలోత్సవం పోటీల్లో యడ్లపాడు నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రంగోలి, సోలో సింగింగ్, మ్యాథ్స్‌క్విజ్, మ్యూజికల్, మైమ్‌షో, స్టోరీటెల్లింగ్ సీనియర్, జూనియర్స్ విభాగాల్లో అద్భుత ప్రతిభను చాటారు. విజేతల వివరాలు ఇలా...రంగోలిలో బి భార్గవ శివలీల ప్రథమ బహుమతి సాధించగా, సోలో సింగింగ్‌లో షేక్ నూరేహీరా, మ్యూజికల్ పియానోలో సుజిత్, గణిత క్విజ్‌లో గోవిందరాజు, కల్యాణ్, లక్ష్మీకీర్తన, కథలు చెప్పడం(సీనియర్స్)లో బత్తుల సంజన ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. మైమ్ షోలో పృథ్వీ, రౌణక్ చౌదరి తృతీయ బహుమతిని, కథలు చెప్పడం(జూనియర్స్)లో లోకవర్షిత్ కన్సోలేషన్ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం ఏడు విభాగాల్లో ప్రతిభ చూపిన విజేతలను పాఠశాల డైరెక్టర్‌పోపూరి వెంకటేశ్వర్లు (చిన్న), కార్యదర్శి పోపూరి బ్రహ్మానందం, ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన, ఉపాధ్యాయులు వేణు, గణేష్, ఝాన్సీ, ధనలక్ష్మి, మల్లేశ్వరి, నాగమణి, సురేఖ, లక్ష్మీస్రవంతి, అరుణకుమారి అభినందించారు.

# శ్రావ్య కృష్ణ ఆసుపత్రి చల్లపల్లిలో ప్రారంభం



**చల్లపల్లి నవంబర్ 30 లక్ష్యం న్యూస్**

చల్లపల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రావ్య కృష్ణ హాస్పటల్ ప్రారంభోత్సవం ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఎంబీబీఎస్. ఎంఎస్.జనరల్, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శీలం అశ్వనీకుమార్, ఎంబీబీఎస్. ఎండి. డెర్మటాలజీ డాక్టర్ శ్రావ్య కృష్ణ దంపతులు ఆసుపత్రిని స్థాపించారు. ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కుమారుడు కందుల కృష్ణతేజ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, స్వచ్ఛ చల్లపల్లి సారధి, ప్రముఖ వైద్యులు డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్, డాక్టర్ సబ్బినేని భవానీప్రసాద్ – డాక్టర్ నల్లపనేని కీర్తి అతిధులుగా పాల్గొని వైద్యుల గదులు, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనీ, మంచిపేరు ప్రఖ్యాతులు సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఎంపీపీ కోట విజయరాధిక, జడ్పీటీసీ మెడబలిమి మల్లిఖార్జునరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ప్రముఖులు మండవ బాలవర్ధి, కోనేరు మారుతీ ప్రసాద్, డాక్టర్ వేణు, శీలం శ్రీరాములు, శీలం అనిల్ కుమార్లతోపాటు పలువురు వైద్యులు, పుర ప్రముఖులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నాగార్జున కొండలో పర్యాటకుల సందడి



**విజయపురిసౌత్ : 30 నవంబర్ (లక్ష్యం న్యూస్)**

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండలో అదివారం పర్యాటకుల నెలకొంది. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండ కు లాంచీలలో వెళ్లిన పర్యాటకులు కొండలోని మ్యూజియంలో ఉన్న బుద్దిని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు,9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం,అశ్వమేధ శాల, స్నానాల గట్టు, బోది వృక్షం చూసి తన్మయం చెందారు. అనంతరం పచ్చని కొండల మధ్య ఉన్న అనుపు లోని యాంపి స్టేడియం, అశ్వమేద యగ్నశాల, శ్రీ రంగనాథస్వామి దేవాలయాన్ని తిలకించారు. లాంచీ యూనిట్ మేనేజర్ మస్తాన్ బాబు విలేకరులతో మాట్లాడుతూ శని,ఆదివారాల్లో లాంచీల ద్వారా. 1,20,000 రూపాయల ఆదాయం పర్యాటక శాఖకు సమకూరినట్లు లాంచీ యూనిట్ మేనేజర్ మస్తాన్ బాబు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్లో నేత్రపర్వంగా వజ్రోత్సవ వేడుకలు



**గుంటూరు నవంబర్ 30( లక్ష్యం న్యూస్ )**

మహా ఆరోగ్య శిబిరం ద్వారా అందరూ వైద్య సేవలు పొంది ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలో వైద్యులుగా స్థిరపడిన బాల కుటీర్ పూర్వ విద్యార్థుల అద్వర్యం లో ఆదివారం తమ మూడు శాఖల్లో బాలకుటీర్ మహా ఆరోగ్య శిబిరం నిర్వహించింది. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ సుధా మాదవి ,డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ , డా.రాధికా ,డా.సాయి కృష్ణ మాట్లాడారు. ఈ వైద్య శిబిరాన్ని వందల సంఖ్యలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరు చుకున్నారన్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు డా. ఎన్. మంగాదేవిమాట్లాడుతూ, ఆరు దశాబ్దాలుగా సమాజశ్రేయస్సు ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్న బాలకుటీర్, తమ వజ్రోత్సవ వేడుకలను ఆరోగ్య వంతమైన సమాజ స్థాపనకు వేదికగా వినియోగించటం తమకు ఎంతో సంతోషకరమని, ఆరోగ్యవంతమైన సమాజం ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అధునాతన నాణ్యవంతమైన విద్యను అందించడంలో శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈక్కడ విద్యను అభ్యసించి ప్రపంచవ్యాప్తంగా ఎందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారని ఉదాహరించారుఈ కార్యక్రమంలో జయశ్రీ ,మంగాదేవి రఘురామ్ , ఆయా శాఖల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లి దండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# గంజాయి విక్రయిస్తున్న 5 మంది అరెస్టు

## రిమాండ్‌కు తరలింపు: గురజాల డీఎస్పీ జగదీష్



**మాచర్ల నవంబర్ 30: లక్ష్యం న్యూస్**

వెల్దుర్తి మండలం పరిధిలో గంజాయి, హాష్ ఆయిల్ అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు గురజాల డీఎస్పీ జగదీష్ తెలిపారు. ఈ కేసును ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఆదివారం నాడు మాచర్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ జగదీష్ వివరాలను వెల్లడించారు. వెల్దుర్తి మండలం మండాది గ్రామ శివారులో గంజాయి, హాష్ ఆయిల్ అక్రమ రవాణా జరుగుతున్నట్లు అందిన పక్కా సమాచారంతో వెల్దుర్తి ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. పోలీసులను చూసి పారిపోతున్న ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వద్ద నుంచి 5 ఎంఎల్ హాష్ ఆయిల్ బాటిళ్లు, 494 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితులను 1. రమణి అరవింద, 2. షేక్ నాగుల్ షరీఫ్, 3. షేక్ నజీర్, 4. షేక్ పఠాన్ సేరాజ్ ఖాన్, 5. షేక్ సలీం గా గుర్తించారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా, వారికి రిమాండ్ విధించినట్లు డీఎస్పీ జగదీష్ వివరించారు. గంజాయి కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించిన మాచర్ల సీఐ నఫీజ్ భాష, వెల్దుర్తి ఎస్సై అశోక్‌ల ను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మీడియా సమావేశంలో డీఎస్పీ వెంట మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ భాష, వెల్దుర్తి ఎస్సై అశోక్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాదెండ్ల గ్రామములో ఉచిత వైద్య శిబిరం

**నాదెండ్ల నవంబర్ 30 లక్ష్యం న్యూస్**



మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శ్రీ సాయి సత్య హాస్పిటల్ గుంటూరు వారు ఉచిత వైద్యశిబిరంనిర్వహించరు. హాస్పటల్ రిప్రజెంట్ అల్లూరి సుధాకర్ బాబు మాట్లాడుతూ 145 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నారని, అవసరమైన వారికి ఈసీజీ మరియు బీపీ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం జరిగిందని అవసరమైన వారిని మెరుగైన చికిత్స కొరకు మా ఆసుపత్రికి డాక్టర్ శ్రీనివాస నాయుడు రెఫర్ చేయడం జరిగిందని తెలియజేశారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO